Construction
Design
Development
N.ARIF ALI
CHAIRMAN
RELIABLE INDIA CONSTRUCTIONS AND EARTH MOVERS
RELIABLE
INDIA CONSTRUCTIONS AND EARTH MOVERS
A tradition of superior quality
Home IS THE STARTING PLACE OF LOVE, HOPE & DREAMS
# Water Tank Road, Near Lic Office Kadiri - 515591, Sathyasai District. AP.
Cell : 98854 04140, 80740 10854, 85004 25111
My new home is the home of my happiest dreams

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సోమవారం, 05 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 58 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

# పాపం బొత్స..!!?

## బలవంతంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దింపిన అధినేత

### అయినా మరోసారి పోటీకి సిద్ధం

### టిడిపి నుండి గట్టిపోటీ ఎదురయ్యే అవకాశం



కూటమి ఇచ్చిన గట్టి షాక్ కి తునాతునకలైంది వైసీపీ పార్టీ.. కోలుకోలేని ప్రజల తీర్పు తో ప్రధాన ప్రతిపక్ష హోదా కుడా కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉంది. ప్రజా పాలనను విస్మరిస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందో జగన్ కు ప్రజలు చేసి చూపించారు. ఇలాంటి పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధమౌతోంది వైసీపీ పార్టీ. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడిపోయిన ఓ సీనియర్ నేతను జగన్ మరోసారి బలి పశువు చేసేందుకు రంగం సిద్ధమైందా ? అంటే అవుననే చెప్పాలి. తాజాగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ పేరును జగన్ ఖరారు చేశారు.. దీంతో వైసిపి నేతలే పాపం బొత్స అని జాలి చూపిస్తున్నారు. ఇతర నేతలు ఎవరు ? అసలు పోటీ చేయడానికి ముందు రాలేదు. అందుకే జగన్ బొత్సను బలవంతంగా ముందుకు తోశారు.. తన వల్ల కాదు అని బొత్స చెప్పాలని అనుకున్నా సీనియార్టీ అడ్డు రావడంతో మౌనంగా బయటకు వచ్చేసారు.




విజయవాడ,ఆగస్ట్4(సూర్యవాస్తవం):

ఇక ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో బొత్స ఫ్యామిలీ ఐదు చోట్ల ఘోరంగా ఓడిపోయింది.. చీపురుపల్లిలో బొత్స సత్యనారాయణ – గజపతినగరంలో బొత్స సోదరుడు అప్పల నరసయ్య – నెల్లిమర్లలో బొత్స మేనకోడలు భర్త అప్పలనాయుడు – విజయనగరం ఎంపీగా బొత్స బంధువు బెల్లాన చంద్రశేఖర్ – ఇక విశాఖపట్నం ఎంపీగా బొత్స భార్య ఝాన్సీ ఇలా ఐదుగురు ఓడిపోయారు. వాస్తవంగా చెప్పాలంటే ఈ ఐదుగురు ఓటమి బొత్స ఓటమి కిందే చెప్పాలి. బొత్స పట్టుపట్టి మరి వీళ్ళకు టిక్కెట్లు ఇప్పించుకున్నారు. ఇక ఇప్పుడు బొత్స ఫ్యామిలీ నుంచి తాజాగా బత్స ఓడిపోతే అది రెండు నెలల వ్యవధిలో బొత్స ఫ్యామిలీకి ఆరో ఓటిమి అవుతుంది.. అధికారికంగా చూస్తే విశాఖ స్థానిక సంస్థలలో వైసీపీకి 750 ం టీడీపీకి 250 వరకు ఓట్లు ఉన్నాయి. ఈ లెక్క చూస్తే వైసిపి సులువుగా గెలవాలి ... కానీ ఎన్నికల సమయంలోనే చాలామంది వైసిపి ఓటర్లు పార్టీ మారారు. ఎన్నికల ఫలితాలు వచ్చాక మరింత మంది పార్టీ మారారు.. ఇక టిడిపి తరఫున మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జిని ఎమ్మెల్సీగా నిలబెడతారని తెలుస్తోంది. ప్రజలు తీర్పు ఏ విధంగా ఇస్తారనేది ఎన్నికలు జరిగి ఫలితాలు వెలువడే వరకు ఎదురు చూడాల్సిందే.

69వ శోభ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ 2024 ప్రకటన

# ఉత్తమ నటుడిగా నాని..

## ఉత్తమ చిత్రంగా బలగం



69వ శోభ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ 2024 వేడుక శనివారం రాత్రి హైదరాబాద్ నగరంలోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా జరిగింది. ప్రతి ఏడాది మాదిరిగానే.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ చిత్ర పరిశ్రమలలోని నటీనటులు, సంగీతకారులు, దర్శకులు, సాంకేతిక నిపుణులకు అవార్డులను అందజేశారు. ఈ వేడుకకు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ వేడుకకు సినీ నటులు సందీప్ కిషన్, ఫరియా అబ్దుల్లా, యాంకర్ వింధ్య హోస్ట్‌లుగా వ్యవహరించారు. ఈ వేడుకల్లో పలువురు నటీనటుల ప్రదర్శనలు అలరించాయి. తెలుగులో నాని నటించిన దసరా, వేణు యెల్దండి తెరకెక్కించిన బలగం, సాయి రాజేష్ దర్శకత్వం వహించిన బేబీ చిత్రాలకు అవార్డుల పంట పండింది. బలగం ఉత్తమ చిత్రంగా నిలవడమే కాకుండా.. ఆ చిత్ర దర్శకుడు వేణు ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు.

8లో

# న్యాయపక్రియతో ప్రజలు విసుగెత్తిపోయారు

### లోక్ అదాలత్‌లలో సెటిల్ చేసుకుంటున్నారు

### సీజేఐ డీవై చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు



కోర్టులో ఓడినవారు అక్కడే గెలుస్తారు. గెలిచిన వాళ్లు ఇంటికొచ్చి ఏడుస్తారట. మాములుగా కోర్టుల గురించి ఆలోచిస్తే ఇలాంటి మాటలే గుర్తొస్తాయి. ఎందుకంటే న్యాయం కోసం కోర్టులో పిటిషన్ వేస్తే.. ఆ తర్వాత కొర్టు చుట్టూ కచేరీలు చేయాలి. వాయిదాల మీద వాయిదాలు..


మిగతా 2లో..

# జగన్ లక్షలకోట్లు దోచేశాడు

### జగన్ ఒక్కరే రూ.2 లక్షల కోట్ల దోపిడీ చేశారు

### మద్యం విక్రయాల్లోనే భారీ కుంభకోణం

### బీజేపీ ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి సంచలన ఆరోపణ



ఏపీ బీజేపీ ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి వైసీపీ అధినేత జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్ ఒక్కరే రూ.2 లక్షల కోట్లు దోచేశారని ఆరోపించారు. అంతే కాకుండా వైసీపీ ఐదేళ్ల పాలనలో రూ. 5 లక్షల కోట్లు స్వాహా చేసిందని అన్నారు. రాష్ట్రంలో ఎటు చూసినా వైసీపీ చేసిన అక్రమాలు, కబ్జాలు మాత్రమే కనిపిస్తున్నాయని అన్నారు. వాటి గురించి ప్రజలను మరల్చేందుకు

మిగతా 2లో..

# ఈనెల 13,14 జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ సమావేశం

### తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధికారులతో భేటీ

చెన్నయ్ నగరానికి తాగునీటిని అందించడంపై చర్చ ఈనెల 14వ తేదీన ఉదయం 11 గంటకు ఆన్‌లైన్ విధానంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో కృష్ణా నదీయాజమాన్య సంస్థ సమావేశం కానుంది. తెలుగు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందిజేసిన కేఆర్ఎంబీ మెంబర్ సెక్రటరీ రాయ్‌పురే సాచారాన్ని తెలుగు రాష్ట్రాక పంపారు. మరోవైపు గోదావరి యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశం ఈ నెల 13న జరగనుంది. సీతారామ ఎత్తిపోతల పథకం, సీతారామ బహుళార్ధసాధక ప్రాజెక్టు పథకాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక

మిగతా 2లో..

# బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న అల్లర్లు..

### 32 మంది మృతి.. అనేక మందికి గాయాలు

బంగ్లాదేశ్ లో మరోసారి హింస చెలరేగింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు సంబంధించి ఆందోళనకారులకు అధికార పార్టీ మద్దతు దారులకు మధ్య

మిగతా 2లో..



# మధ్యప్రదేశ్‌లో తీవ్ర విషాదం

### గోడకూలి తొమ్మిది చిన్నారులు మృతి

మధ్యప్రదేశ్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సాగర్ జిల్లా షాజాపూర్‌లో ఆదివారం గోడ కూలడంతో తొమ్మిది మంది

మిగతా 2లో..



# సీఆర్డీఏ ముందు భారీ లక్ష్యాలు



### అమరావతి నిర్మాణానికి పునర్వ్యవస్థీకరణ దిశగా అడుగులు

### నష్ట నివారణ చర్యలు ప్రారంభం

గత ఐదేళ్లుగా కార్యకలాపాలు లేక నిస్తేజంగా మారిన రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ)కు ప్రభుత్వం జవసత్వాలు నింపుతోంది. జగన్ హయాంలో సంస్థను నిర్వీర్యం చేశారు. డిప్యుటేషన్‌పై వచ్చిన వారినీ కక్షగట్టి సాగనంపారు. రాజధానిని అభివృద్ధి చేయడం ఇష్టం లేక నిర్మాణ పనులు ఆపేశారు.

అమరావతి పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తూ గత తప్పిదాలను సరిదిద్దే చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగా సీఆర్డీఏలోకి ప్రతిభావంతులైన అధికారులు, సిబ్బందిని డిప్యుటేషన్‌పై రప్పించేందుకు, ఒప్పంద ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేసే దిశగా అడుగులు

మిగతా 2లో..

# గృహ నిర్మాణ శాఖలో అవకతవకలు!!

### అవకతవకలపై ఏపీ ప్రభుత్వం దృష్టి

### హౌసింగ్ అక్రమాలపై ప్రాథమిక నివేదిక సిద్ధం

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గృహ నిర్మాణ శాఖలో జరిగిన అవకత వకలపై కూటమి ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా నే హౌసింగ్ అక్రమాలపై ప్రభుత్వానికి అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారు. నిధుల దుర్వినియోగం, పక్కదారి పట్టిన నిధుల విషయమై లెక్కలు తీస్తోన్న గృహ నిర్మాణ శాఖ అధికారులు.. వేల కోట్ల రూపాయల మేర

మిగతా 2లో..



## బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న అల్లర్లు..

మొదటిపేజీ తరువాయి..

జరిగిన ఘర్షణలు హింసాత్మకంగా మారాయి. ఈ ఘటనల్లో సుమారు 32 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. అనేక మందికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. ఇటీవల ఇదే అంశంపై చోటుచేసుకున్న ఘర్షణల్లో దాదాపు 200లకు పైగా పౌరులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్‌లో తాజా పరిణామాల నేపథ్యంలో అక్కడ భారత పౌరులను మన రాయబార కార్యాలయం అప్రమత్తం చేసింది. దేశంలో ఉన్న విద్యార్థులు సహా భారతీయ పౌరులు తమతో టచ్‌లో ఉండాలని సిల్హట్‌లోని అసిస్టెంట్ హైకమిషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఇందుకు సంబంధించి స్థానిక కార్యాలయ ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచింది. ఘర్షణల నేపథ్యంలో దేశవ్యాప్తంగా నేటి సాయంత్రం నుంచి నిరవధిక కర్ఫ్యూ విధించాలని బంగ్లాదేశ్ హెూంశాఖ నిర్ణయించింది. మరోవైపు నిరసనల పేరుతో విధ్వంసానికి పాల్పడే వారు విద్యార్థులు కారని, ఉగ్రవాదులని ప్రధానమంత్రి షేక్ హసీనా పేర్కొన్నారు. అటువంటి వారిని అణచివేయాలని పౌరులకు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు చెందిన వారికి ఉద్యోగాల్లో 30 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ గత నెలలో జరిగిన హింసాకాండలో చనిపోయిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలంటూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. అయితే వారిని అడ్డుకునేందుకు అధికార అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు, ఆ పార్టీ విద్యార్థి విభాగం ఛాత్ర లీగ్ యువజన విభాగం జుబో లీగ్ క్యాడర్ వీధుల్లోకి రావడంతో ఉద్రిక్తత నెలకొంది. ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తూ నిరసనలు చేస్తున్న వారిని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే ఢాకా శివారులోని మున్షిగంజ్‌లో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ సందర్భంగా పెట్రోల్ బాంబులు పేలినట్లు కూడా బంగ్లాదేశ్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఢాకాలోని షాబాద్ వద్ద వందలాది మంది విద్యార్థులు రాస్తారోకో చేశారు. దీంతో అక్కడ భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఆదివారం ఉదయం ఢాకాలోని బంగబంధు షేక్ ముజీబ్ మెడికల్ యూనివర్సిటీ వద్ద అనేక వాహనాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. కొందరు వ్యక్తులు ఆసుపత్రి ఆవరణలోని ప్రయివేటు కార్లు, అంబులెన్స్‌లు, బైక్‌లు, బస్సులను కర్రలతో ధ్వంసం చేసారు. దీంతో ఆసుపత్రి ఆవరణలోని రోగులు, వారి సహాయకులు, వైద్యులు, సిబ్బంది భయాందోళనకు లోనయ్యారు.

## మధ్యప్రదేశ్‌లో తీవ్ర విషాదం

మొదటిపేజీ తరువాయి..

చిన్నారులు మృతి చెందారు. ఈ ఘటనలో మరికొంతమందికి గాయలయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. శిథిలాలను పూర్తిగా తొలగించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పాత గోడ కావడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకుందని వెల్లడించారు. సాగర్ జిల్లాలోని షాపూర్ ప్రాంతంలో ఆదివారం ఉదయం 8:30 గంటల సమయంలో గోడ కూలింది. గత కొన్నిరోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఓ దేవాలయం గోడ మెత్తబడింది. దీంతో ఒక్కసారిగా గోడ కూలి చిన్నారులపై పడింది. ఈ ఘటనలో 9మంది మృతి చెందగా..ఇద్దరు గాయపడ్డారు. ప్రస్తుతం ఈ ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారని సాగర్ జిల్లా కలెక్టర్ దీపక్ ఆర్య తెలిపారు. కూలిన గోడ శిథిలాల కింద చిన్నారులు చిక్కుకొని దుర్మరణం చెందారు. ప్రస్తుతం స్థలంలో ఉన్న శిథిలాలను సైతం తొలగిస్తున్నట్లు సాగర్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇదిలా ఉండగా, రేవా జిల్లాలో ఓ శిథిత భవనం గోడ కూలి నలుగురు విద్యార్థులు మృతి చెందగా.. ఓ మహిళతోపాటు ఓ చిన్నారి గాయపడ్డారు. స్కూల్ వెళ్లిన విద్యార్థులు ఇంటి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు రేవా పోలీస్ అధికారి మహేంద్ర సింగ్ సికర్వార్ తెలిపారు. ఈ ఘటన జరిగిన మరుసటి రోజే ప్రమాదం జరగడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.



## గృహ నిర్మాణ శాఖలో అవకతవకలు!!

మొదటిపేజీ తరువాయి..

గృహ నిర్మాణ నిధుల్లో అక్రమాలు జరిగాయని పేర్కొంటున్నారు. నిధుల దారి మళ్లింపు జరిగిందని గుర్తించారు. కేంద్ర నిధుల్లో అవకతవకలు జరిగినట్టు ప్రాథమిక నిర్ధారణ అయింది. గృహ నిర్మాణం కోసం ఇచ్చిన కేంద్ర నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని పేర్కొంటున్నారు. గృహ నిర్మాణ శాఖలో సుమారు రూ. 3183 కోట్ల మేర కేంద్ర నిధుల దుర్వినియోగమైనట్టు అధికారులు లెక్కలు వేస్తున్నారు.అలాగే, పీఎంఏవై నిధులను పక్క దారి పట్టించిన జగన్ సర్కార్.. కేంద్ర స్కీంకు రూ. 1575 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం వల్ల.. ఇళ్ల నిర్మాణ పథకాన్ని గందరగోళంలోకి గత సర్కార్ నెట్టేసిందని అధకారులు పేర్కొంటున్నారు. నిర్మించిన ఇళ్ల లెక్కలకి గత ప్రభుత్వం తప్పుడు వివరాలు ఇచ్చినట్టు గుర్తించారు. 1, 32, 757 మేర ఇళ్లను నిర్మించకున్నా.. లెక్కల్లో చూపించి మభ్యపెట్టిందని ప్రభుత్వానికి ప్రాథమిక నివేదికను అధికారులు అందించారు.



## దేవదాయ శాఖలో వెలుగులోకి కుంభకోణాలు

అసిస్టెంట్ కమిషనర్‌పై ఏసీబీ కేసు నమోదు

ఏపీలో దేవదాయ శాఖలో వరుస కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయి. అసిస్టెంట్ కమిషనర్ శాంతి తర్వాత మరో అసిస్టెంట్ కమిషనర్ భూబాగోతాలు వెలుగులోకి వచ్చాయి. దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వినోద్ కుమార్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. విశాఖ, విజయనగరం జిల్లాల్లో భారీ ఎత్తున భూకుంభకోణానికి పాల్పడ్డారని వినోద్ కుమార్‌పై అభియోగం నమోదైంది. దేవదాయ శాఖ భూములకు నిబంధనలకు విరుద్ధంగా వినోద్ కుమార్ ఎన్వోసీలు జారీ చేశారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవస్థానంలో నాగ పడగల ప్రతిష్టలో వినోద్ కుమార్ స్కాంకు పాల్పడినట్లు తెలిసింది. నాగ ప్రతిష్ట స్కాంలో రూ. 68 లక్షల మేర అవినీతికి వినోద్ కుమార్ పాల్పడినట్లు అభియోగం నమోదైంది. విశాఖ, విజయనగరం జిల్లాల్లో దేవదాయ భూ కుంభకోణాలకు గత ప్రభుత్వ పెద్దలకు సహకరించారని వినోద్ కుమార్‌పై ఆరోపణలు వచ్చాయి.

## చెట్టును ఢీకొన్న ఆటో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు

మదనపల్లి క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. మదనపల్లె తాలూకా ఎస్ఐ రవికుమార్ కథనం మేరకు వివరాలు.. స్థానిక ఇండస్ట్రియల్ ఎస్టేట్లో కాపురం ఉంటున్న అశ్విని 30, అరుణమ్మ 48



లు పెద్దమండెం మండలంలోని వెలిగల్లు లో ఉన్న బంధువులు ఇంటికి ఆటోలు వెళ్లారు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామమైన ఇండస్ట్రియల్ ఎస్టేట్ కు వస్తుండగా, మార్గమధ్యంలోని సిటిఎం రోడ్డు దుబ్బిగానిపల్లి క్రాస్ వద్ద ఆటో అదుపు తప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరినీ స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణప్యంతప్పి కోలుకుంటున్నారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ తెలిపారు..

## సీఆర్డీఏ ముందు భారీ లక్ష్యాలు

మొదటిపేజీ తరువాయి..

పడుతున్నాయి. అత్యంత కీలకమైన రాజధాని నిర్మాణ బాధ్యతలను పర్యవేక్షించే సీఆర్డీఏలో ప్రస్తుతం అరకొర సిబ్బంది మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో మంజూరైన మేరకు పోస్టులను భర్తీ చేసేందుకు కమిషనర్ నడుం బిగించారు. ప్రస్తుతం సీఆర్డీఏ ముందు భారీ లక్ష్యాలు, బృహత్తర బాధ్యత ఉండడంతో.. దీనికి తగ్గట్లుగా అధికారులు సన్నద్ధం అవుతున్నారు. సంస్థలోని పలు విభాగాల్లో ప్రతిభావంతులు, అనుభవజ్ఞుల కోసం అన్వేషిస్తున్నారు. ఇందులో భాగంగా కమిషనర్ ఉద్యోగ ప్రకటన ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందిని డిప్యుటేషన్‌పై సీఆర్డీఏకు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్న వారి కోసం జారీ చేశారు. అర్బన్ డిజైన్, ఘనవ్యర్థ నిర్వహణ, ట్రాఫిక్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీరింగ్, భవనాలు, ఎస్టేట్, ఫైనాన్స్, తదితర విభాగాల్లోని 62 పోస్టులకు 188 మందిని తీసుకోనున్నారు. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే నెల 9వ తేదీ వరకు అవకాశం ఇచ్చారు. మరో వైపు.. పొరుగు సేవలు, ఒప్పంద పద్ధతి ప్రాతిపదికన భర్తీ చేసేందుకు సీఆర్డీఏకు ఇటీవల ప్రభుత్వం అనుమతించింది. మూడేళ్ల కాలపరిమితితో 75 పోస్టులను ఒప్పంద, 68 పోస్టులు పొరుగుసేవల పద్ధతిలో భర్తీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సీఆర్డీఏ ఏర్పాటు చేసిన కొత్తలో అప్పట్లో సీఎం చంద్రబాబు.. ప్రతిభావంతులను ఆకర్షించేందుకు వారికి 30 శాతం అదనంగా ఇచ్చే వెసులుబాటు కల్పించారు. ఈ నిబంధన ఇప్పుడు అమలులో లేదు. దీనిని మళ్లీ అమలుచేస్తే అనుభవజ్ఞులు, ప్రతిభావంతులు ఎక్కువ మంది ఆసక్తి చూపించే అవకాశం ఉంది. అన్ని విభాగాల్లో అధికారులు, సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించి.. రాజధాని పునర్నిర్మాణం వేగవంతం చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. 2014 డిసెంబరులో ఏర్పాటైన



సీఆర్డీఏలో అప్పటి తెదేపా ప్రభుత్వం ఐదు శాఖల్లో 778 పోస్టులను మంజూరు చేస్తూ జీవో ఇచ్చింది. అప్పట్లో 494 మంది సిబ్బంది పనిచేశారు. వీరిలో సీఆర్డీఏ రెగ్యులర్ ఉద్యోగులు 83 మంది, పూర్వ వీజీటీఎం ఉడా సిబ్బంది.. 43, సీఆర్డీఏ ఒప్పంద సిబ్బంది 112, పొరుగుసేవల సిబ్బంది 140 మంది, ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్లపై 116 మంది చొప్పున విధులు నిర్వర్తించారు. 2019లో వైకాపా వచ్చిన తర్వాత పరిస్థితులు మారిపోయాయి. నిర్మాణ పనులను నిర్ధాక్షిణ్యంగా నిలిపివేశారు. సంస్థలో ఉన్న వారిని పంపారు. ఫలితంగా ఉద్యోగుల సంఖ్య సగానికి పడిపోయింది. ఎటువంటి కార్యకలాపాలు లేకపోవడంతో చాలా మంది తమ మాతృ శాఖలకు వెళ్లిపోయారు. దీంతో ఇప్పుడు 278 మంది మాత్రమే ఉన్నారు.

## ఏపీ టెట్‌కు భారీగా దరఖాస్తులు

ఆగస్టు 3న ముగియనున్న దరఖాస్తు ప్రక్రియ

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) 2024 దరఖాస్తు ప్రక్రియ ఆగస్టు 3వ తేదీతో ముగిసింది. ఇప్పటికే టెట్ దరఖాస్తు గడువు పొడిగించడం లేదని ఏపీ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు కూడా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు విజయరామరాజు ఓ ప్రకటన కూడా విడుదల చేశారు. దీంతో అర్హులైన అభ్యర్థులు ముగింపు సమయంలోపు దరఖాస్తు చేసుకున్నారు. ముగింపు సమయం నాటికి రెండు పేపర్లకు కలిపి టెట్ దరఖాస్తులు 3.20 లక్షల వరకు వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం అభ్యర్థులంతా ప్రిపరేషన్‌పై పూర్తి శ్రద్ధ పెట్టారు. పరీక్షకు మూడు నెలల గడువు ఇవ్వడంతో ఈ సమయాన్ని సద్వినియోగ పరచుకోవాలని అభ్యర్థులు భావిస్తున్నారు. దీంతో గతంలో టెట్ స్కోర్ సాధించిన వారు ఈసారి మరింత స్కోర్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇక కొత్తగా టెట్ రాస్తున్నవారు కూడా పోటాపోటీగా ప్రిపరేషన్ సాగిస్తున్నారు. ఈసారి కూడా టెట్ పరీక్ష సీబీటీ విధానంలో ఆన్‌లైన్‌లోనే నిర్వహించనున్నట్లు ఇప్పటికే విద్యాశాఖ స్పష్టం చేసింది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు ఆన్‌లైన్ మాక్ టెస్టులు సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభం కానున్నాయి.

టెట్ హాల్ టికెట్లు సెప్టెంబర్ 22 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. అంతా సవ్యంగా జరిగితే షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 3 నుంచి ఆన్‌లైన్ విధానంలో టెట్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఈ పరీక్షలు అక్టోబరు 20వ తేదీతో ముగుస్తాయి. ఆయా తేదీల్లో రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు జరుగుతాయి. పేపర్-1ఏ ఎస్జీటీ టీచర్లకు, పేపర్-1బీ స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్జీటీ టీచర్లకు ఉంటుంది. పేపర్-2ఏ స్కూల్ అసిస్టెంట్లకు, పేపర్-2బీ స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్లకు నిర్వహిస్తారు. ఇక ట్రైన్డ్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లకు ప్రత్యేకంగా ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష నిర్వహిస్తారు. డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఇస్తారన్న సంగతి తెలిసిందే.టెట్ ప్రొవిజినల్ ఆన్సర్ కీ విడుదల తేదీ అక్టోబర్ 4న విడుదల చేస్తారు. ప్రాథమిక కీపై అభ్యంతరాల స్వీకరణ తేదీ: అక్టోబర్ 5 నుంచి ప్రారంభమవుతుంది. ఫైనల్ ఆన్సర్ కీ అక్టోబర్ 27న విడుదల చేస్తారు. అనంతరం నవంబర్ 2వ తేదీన టెట్ ఫలితాలు విడుదల చేయనున్నారు. పేపర్-1, పేపర్-2 పరీక్షలకు మొత్తం 150 ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలకు 150 మార్కులకు నిర్వహిస్తారు. నెగెటివ్ మార్కింగ్ ఉండదు. మొదటి సెషన్ పరీక్ష ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, రెండో సెషన్ పరీక్ష మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు ఉంటుంది. ఇతర అప్‌డేట్‌ల కోసం అధికారిక వెబ్‌సైట్ చెక్ చేసుకోవచ్చు.

## నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కృషి

ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత

విశాఖ: భారతదేశం అంటే గుర్తుకు వచ్చేది చీరకట్టు, సంప్రదాయం అని ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. చేనేతను ప్రోత్సహిస్తూ 'ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ' ఆధ్వర్యంలో విశాఖ బీచ్ రోడ్డులో ఆదివారం ఉదయం శారీ వాక్ నిర్వహించారు. సుమారు 8 వేల మంది మహిళలు, విశాఖ యువతులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చీరలో అమ్మతనం, కమ్మదనం ఉంటుందని తెలిపారు. భావితరాలు ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని కోరారు. మహిళలకు స్ఫూర్తినిచ్చే ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు చెప్పారు. చీర నేయడంలో చేనేత కార్మికుల కష్టం ఉంటుందని పేర్కొన్నారు. నేతన్నలు ఇప్పటికీ చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అనిత తెలిపారు.

## జగన్ లక్షలకోట్లు దోచేశాడు



మొదటిపేజీ తరువాయి..

వైసీపీ నేతలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి సున్నా అని ఎద్దేవా చేశారు. త్వరలోనే వైసీపీ కూడా అదే పరిస్థితికి వస్తుందని విమర్శించారు. మాజీ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి సహా వైసీపీకి చెందిన నేతలు అనేక మంది వైసీపీ నేతలంతా జైలుకు వెళ్లడం ఖాయం అని హెచ్చరించారు. దస్త్రాల దహనం, కాలువలో పారేయడం వంటి చర్యలకు వైసీపీ నేతలు పాల్పడ్డారని అన్నారు. జగన్ పాలనలో జరిగిన మద్యం విక్రయాల్లోనే భారీ కుంభకోణం బయటపడుతుందని తెలిపారు. అంతే కాకుండా వైసీపీకి రాజకీయాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారనే భయంతోనే మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం కల్పించారని అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో కబ్జాలు, తప్పులు జరగని ప్రాంతం లేదని విమర్శించారు.

## తాడికొండలో.. బేస్ బ్యాండ్ యూనిట్ ప్రారంభించిన కేంద్రమంత్రి పెమ్మసాని..

సూర్యవాస్తవం, గుంటూరు,ప్రతినిధి :

గుంటూరు జిల్లా తాడికొండలో దేశీయ బేస్ బ్యాండ్ యూనిట్ ను క కేంద్రమంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే శ్రావణ్ లు ఆదివారం ప్రారంభించారు.వచ్చే మార్చి నాటికి బీఎస్ ఎన్ఎల్ 4జీ సేవలు ప్రారంభం కానున్నట్లు కేంద్రమంత్రి పెమ్మసాని ఈ సందర్భంగా తెలిపారు.గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొన్నారు.- 4,500 టవర్ల ద్వారా నాణ్యమైన 4జీ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు.అతితక్కువ రేట్లలో ఇంటర్నెట్ సేవలు అందించేందుకు కేంద్రం ప్రణాళిక రూపొందించిదన్నారు.ప్రైవేట్ సంస్థల ధరల వల్ల ప్రజలు బీఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్నాని తెలిపారు. అమరావతి రాజధానిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగు తున్నాయని పెమ్మసాని పేరొన్నారు..

## ఆగస్టు 19న శ్రీవారి గరుడ సేవ!!

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి గరుడ వాహనంపై ఈ నెలలో రెండు సార్లు దర్శనం ఇవ్వనున్నారు. ఆగస్టు నెలలోనే మలయప్ప స్వామి గరుడవాహనంపై రెండుసార్లు విహరించనున్నారు. ఆగస్టు 9న గరుడ పంచమి, ఆగస్టు 19న శ్రావణ పౌర్ణమి పర్వదినాల్లో గరుడ సేవ చేయనున్నారు. గరుడ పంచమి, శ్రావణి పౌర్ణమి రోజు శ్రీమలయప్పస్వామి గరుడవాహనంపై నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఆగస్టు 9న గరుడ పంచమి రోజు రాత్రి 7 నుండి 9 గంటల వరకు ఇష్టవాహనమైన గరుడునిపై అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు. శ్రీవారి వాహనాల్లో సేవకుల్లోనూ అగ్రగణ్యుడు గరుత్మంతుడు. ప్రతి ఏడాది గరుడ పంచమిని శుక్ల పక్షమి 5 వ రోజు ఘనంగా నిర్వహిస్తోంది టిటిడి.గరుడపంచమి పూజను నూతన దంపతులు తమ వైవాహిక జీవితం ఆనందదాయకంగా వుండేందుకు, స్త్రీలు తమకు పుట్టే సంతానం గరుడునిలాగా బలశాలిగా, మంచి వ్యక్తిత్వం గలవాడిగా ఉండేందుకు పూజిస్తారని ప్రాశస్త్యం.

## న్యాయపక్రియతో ప్రజలు విసుగెత్తిపోయారు

మొదటిపేజీ తరువాయి..

ఆ తర్వాత తీర్పు.. మళ్లీ ఆ తీర్పు మీద తీర్పులు.. ఇలా ఉంటుంది వ్యవహారం.. ఇది సామాన్యుడు మాత్రమే కాదు. ఏకంగా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ కూడా ఇలాంటి మాటలే అంటున్నారు.సీజేఐ చంద్రచూడ్ ఓ రియల్ ఎక్స్‌పీరియన్స్‌ను షేర్ చేసుకున్నారు. పరిహారం విషయంలో కోర్టుల చుట్టూ తిరిగేందుకు ఓపిక లేక.. ఓ వ్యక్తి ఎంత వీలైతే అంత ఇప్పించండి అంటూ సెటిల్‌మెంట్‌కు వచ్చేశాడట. అంటే కోర్టుల్లో న్యాయం జరుగుతుందని నమ్మకం లేక ప్రజలు చివరికి ఇలా లోక్ అదాలత్‌లలో సెటిల్ చేసుకుంటున్నారని చెప్తున్నారు సీజేఐ.. ఆయన నోటి నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం మాములు విషయం కాదు. ప్రజల్లో కోర్టుల్లో ఉన్న అభిప్రాయాన్ని ఇది తెలుపుతుంది. అంతేకాదు కోర్టుల్లో న్యాయం జరగదన్న నమ్మకం ప్రజల్లో పెరుగుతుందన్న భయాన్ని కూడా ఆయన తెలుపుతున్నారు.. 75 ఏళ్ల సుప్రీంకోర్టు వారోత్సవాల్లో భాగంగా లోక్ అదాలత్ వీక్‌ను ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌లో మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ ఈ వ్యాఖ్యలు చేశారు. నిజానికి కోర్టు అంటేనే సామాన్యుడు భయపడతాడు. మనం కూడా చాలా చోట్లు వింటూనే ఉంటాం. కేసులు, కోర్టులు ఎందుకు.. ? మ్యాటర్ ఏదైనా ఉంటే మనం మనం సెటిల్ చేసుకుందాం అని అంటుంటా.. అంటూంటే వింటా ఉంటాం.. ఎందుకంటే అలాంటి కేసులు మన చుట్టూ చాలానే జరిగాయి. రీసెంట్‌గా ఓ లంచం తీసుకున్న కేసులో కోర్టు తీర్పు వచ్చింది. కానీ అప్పటికే 20 ఏళ్లు గడిచిపోయింది. ఆయన ఉద్యోగంలో నుంచి రిటైర్ కూడా అయిపోయారు. లక్షలు ఖర్చు పెట్టించి.. ఆస్తులు అమ్మించి.. ఏటూ తేల్చకుండా తరతరాలుగా వాయిదా పడుతున్న కేసులు మనకు కనిపిస్తూనే ఉంటాయి.. వినిపిస్తూనే ఉంటాయి. దేశవ్యాప్తంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులెన్నో తెలుసా? అక్షరాలా 5 కోట్లకు పైగా. ఇది నోటి మాట కాదు.. పార్లమెంట్‌లో కేంద్రన్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ చెప్పిన విషయం ఇది. ఇందులో లాస్ట్ ఫైవ్ మంత్స్‌లో ఏకంగా 10 వేల కేసులు సుప్రీంకోర్టులో ఫైలయ్యాయి. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 84 వేల 280 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక ఓవరాల్‌లో జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో ఏకంగా 4 కోట్ల 53 లక్షల 51 వేల 913 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోనే కోటి 18 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇది మన న్యాయశాఖ పరిస్థితి. నిజానికి కోర్టుల సంఖ్య అనుకున్నంత స్థాయిలో పెరగడం లేదు. జడ్జ్‌ల సంఖ్య కూడా అంత వేగంగా పెరగడం లేదు.. ఈ విషయాలను పక్కన పెడితే.. కేసులను విచారించడానికి ఓ కాలపరిమితి లేదు. వాయిదాల మీద వాయిదాలు వేయడం. విచారణను పర్యవేక్షించడం.. ట్రాక్ చేయడానికి తగిన ఏర్పాట్లు లేకపోవడం. కోర్టుల్లో సరిపడా సౌకర్యాలు లేకపోవడం. కేసుల్లోని వాస్తవాలు తేల్చేందుకు ఇబ్బందులు ఎదురవడం.. సాక్ష్యాలు, లిటిగేషన్లు.. ఇలా సవాలక్ష కారణాలు. వీటన్నింటిని దాటుకొని కేసు ఓ కొలిక్కి వచ్చి తీర్పు వచ్చే వరకు పుణ్యకాలం గడిచిపోతుంది. పోనీ తీర్పు వచ్చాక అయినా ఆగుతుందా అంటే.. అది జిల్లా కోర్టు నుంచి హైకోర్టుకు.. అక్కడి నుంచి సుప్రీంకోర్టుకు.. ఇలా అనేక కోర్టులకు ప్రయాణిస్తుంది. నిజానికి న్యాయవ్యవస్థ అంటే భయపడి చాలా మంది బయటే సెటిల్‌మెంట్లు చేసేసుకుంటారు. అలా ఉంటేనే పరిస్థితి ఇలా ఉంది. వీరందరూ కూడా కోర్టుకు వెళితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించడానికే భయమేస్తుంది. పది మంది దోషులు తప్పించుకున్నా పర్లేదు కానీ.. ఒక్క దోషికి కూడా శిక్ష పడొద్దు అంటోంది మన న్యాయవ్యవస్థ.. అందుకే ప్రతి విషయాన్ని కులంకశంగా పరిశీలిస్తుంది. కానీ ఆ నియమాన్ని తమకు అనుకూలంగా మలుచుకొని ఉపయోగించుకునే వారే ఎక్కువ. %జజీ×% చంద్రచూడే ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నారంటే.. న్యాయవ్యవస్థలో ఇంకా మార్పు రావాలనేది అర్థమవుతుంది. ఆయన చెప్పడం వరకే కాకుండా.. వ్యవస్థను మార్చితే సంతోషించేది మొదట సామాన్య ప్రజలే.

## ఈనెల 13,14 జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ సమావేశం

మొదటిపేజీ తరువాయి..

(డీపీఆర్)ను గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ సమర్పించనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 13న జీఆర్ఎంబీ భేటీకి హాజరుకావాలంటూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు జీఆర్ఎంబీ సమాచారం పంపింది. ఈనెల 6న జరగాల్సిన ఈ సమావేశాన్ని తెలంగాణ అభ్యర్థన మేరకు గోదావరి బోర్డు ఈనెల 13కు వాయిదా వేసిన విషయం తెలిసిందే.మరోవైపు గోదావరి-కావేరీ నదుల అనుసంధానంపై తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలపై చర్చించేందుకు జాతీయ జలాభివృద్ధి సంస్థ ఈ నెల 9న ప్రత్యేక సమావేశం నిర్వహించనుంది. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో అథారిటీ చైర్మన్ భూపాల్‌సింగ్ నేతృత్వంలో సమావేశం కొనసాగనుంది. ఈ మేరకు ఎన్‌డబ్ల్యూడీఏ అధికారులు తెలంగాణ అధికారులకు సమాచారం అందించారు. జిసి రివర్ లింక్ ప్రాజెక్టును ఎక్కడ చేపట్టాలనే అంశంపై చాలా కాలంగా చర్చ సాగుతోంది. ముందుగా సమ్మక్కసాగర్ నుంచి, తర్వాత ఇచ్చంపల్లి నుంచి నీటిని తరలించేందుకు ప్రతిపాదనలు చేశారు. %చీఔణూ% బోర్డు సమావేశంలో, ఇంద్రావతి నుండి కూడా కొత్త తరలింపు ప్రతిపాదించబడింది. ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరాల నేపథ్యంలో 9న ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశం నిర్వహించి సందేహాలను నివృత్తి చేయాలని నిర్ణయించింది.

## ప్రయాణీకులకు సౌకర్యవంతమైన రవాణా ఏర్పాట్లు

రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి

కడప బ్యూరో సూర్యవాస్తవం

కడప జిల్లాలో ప్రయాణికులకు సౌకర్యవంతమైన రవాణా ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ తెలిపారు. కడప ఆర్టీసీ బస్టాండ్







ఆవరణంలో కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డితో కలిసి పూజలు నిర్వహించి, ఆర్టీసీ కొత్త బస్సులను ఆయన ప్రారంభించారు. ప్రతి జిల్లాలకు కొత్త ఆర్టీసీ బస్సులను తీసుకుని వచ్చి ప్రయాణికులకు సౌకర్యంగా రవాణా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.in

# సంపాదకీయం

## వేలాది మంది నిరాశ్రయులయ్యారు

ప్రకృతి విధ్వంసానికి పరాకాష్టగా కేరళ విలయాన్ని చూడాలి. అక్కడి కొండలు, గుట్టలను, భారీ వృక్షాలను నరుతూ పోతున్నారు. పెరుగుతున్న జనాభా కారణంగా కేరళ కూడా ఇలాంటి విధ్వంసానికి సాక్షిగా నిలిచింది. అందుకే అదే విషాదం.. దేవభూమిగా పేరున్న అందాల కేరళలో విధ్వంసం జరిగింది. విలయం సృష్టించింది. ఇప్పటికే 13 మందికి పైగా మృత్యువాత పడ్డారు. ఓ గ్రామం నేలమట్టం అయ్యింది. నిజంగా ఇదో హెచ్చరికగా చూడాలి. దేశం యావత్తూ దీనినుంచి గుణపాఠ చేర్చుకోవాలి. ఇలాంటి విధ్వంసాలకు కారణాలు తెలుసుకోవాలి. ప్రకృతిని దెబ్బతీస్తే దాని దెబ్బ ఎలా ఉంటుందో గమనించాలి. ఏటా వచ్చే రుతుపవనాలు కేవలం వర్షాలను మాత్రమే కురిపించి ఆగిపోవడం లేదు. విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. 2015 నుంచి 2022 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా కొండచరియలు విరిగిపడ్డ ఘటనలు 3 వేల 782 జరిగితే అందులో కేరళలోనే అత్యధికంగా జరిగాయన్నది పార్లమెంట్ సాక్షిగా 2022లో కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ వెల్లడించిన వాస్తవం. తాజాగా మరోసారి వయనాడ్‌లో జిల్లాలో వర్షాలు, వరదలు సృష్టించిన బీభత్సం తో కేరళ తీవ్రంగా తల్లడిల్లిపోతోంది. అందాల టీ తోటలకు, పచ్చని ప్రకృతికి పేరున్న వయనాడ్ ఇప్పుడు వరదల ధాటికి భయానకంగా మారింది. ముఖ్యంగా వయనాడ్ జిల్లాలోని మెప్పాడి, చురామల, మందక్కాయి, అట్టమల, నులుప్పుజ పరిసర ప్రాంతాల్లో విరిగిపడ్డ కొండచరియలు వందలాది కుటుంబా లలో విషాదం నింపాయి. మృతుల సంఖ్య పెరుగుతూనే వస్తోంది. భారీ వర్షాలు కూడా కురుస్తూ ఉండటం స్థానిక నదులు ఉప్పొంగుతున్నాయి. నీటిలో కొట్టుకొస్తున్న మృత దేహాల్లో తమ వారున్నారేమో అన్న భయం, ఆందోళన స్థానికుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఏటా జరుగుతున్న ఈ విధ్వంసానికి ఇప్పటికే కొన్ని కళ్లు అలవాటుప˘డిపోయినా? తమ కళ్ల ముందే తమ రక్తసంబంధీకులు, స్నేహితులు అన్యాయంగా ప్రాణాలు కోల్పోతుంటే వారి దుఃఖాన్ని ఆపడం ఎవ్వరి తరం కావడం లేదు. నిజానికి ఈ పరిస్థితి కేరళకు కొత్తేం కాదు. జులై, ఆగస్టు నెలలు వస్తే చాలు కేరళలో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగి పడటం కొన్నేళ్లుగా సర్వ సాధారణంగా మారుతూ వస్తోంది. కేరళకు పశ్చిమాన విస్తారమైన సముద్రతీరం ఉంటే? తూర్పున పర్వత ప్రాంతాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో ప్రతి జులై నెలాఖరు, ఆగస్టు నెలల్లో విస్తారమైన వర్షాలు కురుస్తాయి. ఫలితంగా కొండల్లో ఉన్న సెలయేళ్లు, నదులు ఉధృతంగా ప్రవహిస్తూ కొన్ని సార్లు ఈ ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. 2018లో వచ్చిన వరదలు కేరళలో విధ్వంసం సృష్టించాయి. సుమారు 600 మంది ప్రాణాలు కోల్పోగా ఏకంగా 31 వేల కోట్ల రూపాయలన ఆస్తి నష్టం సంభవించింది. ఈ ప్రకృతి విపత్తు 2015-2019 మధ్య కాలంలో ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పుల కారణంగా సంభవించిన అత్యంత ఘోర విపత్తులలో ఒకటిగా ప్రపంచ వాతావరణ సంస్థ పేర్కొంది. 2019లోనూ సంభవించిన వరదల కారణంగా 121 మంది ప్రాణాలు కోల్పోగా సుమారు 2 లక్షల మంది బాధితులుగా మిగిలారు. అలాగే అదే ఏడాది కొండచరియలు విరిగిపడ్డ ఘటనల్లో 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. సుమారు 22 వేల మంది నిరాశ్రయులయ్యారు. 2020 ఆగస్టులో ఇడుక్కి, వయనాడ్, మలప్పురం, కొట్టాయం ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు, విరిగిపడ్డ కొండచరియలు కారణంగా 66మంది ప్రాణాలు కోల్పోయారు. 2021లో 42 మంది, 2022లో 32 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. తాజాగా వయనాడ్ జిల్లాలో జరిగిన ఘటనలో ప్రాణ, ఆస్తి నష్టం ఇంకా పూర్తి స్థాయిలో వెల్లడి కావాల్సి ఉంది. 2024 జనవరిలో కేరళ యూనివర్శిటీ ఆఫ్ ఫిషరీస్ అండ్ ఓషన్ సైన్సెస్ .. మిచిగాన్ టెక్నాలాజికల్ యూనివర్శిటీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియరాలజీలు సంయుక్తంగా చేసిన పరిశోధనలో కేరళకు సంబంధించి ప్రమాద ఘంటికలు మోగించే వాస్తవాలు వెల్లడయ్యాయి. రాష్ట్రం మొత్తం మీద 13 శాతం భూభాగంలో ల్యాండ్ స్లైడ్స్ విరుచుకుపడే ప్రమాదం ఉందని తేలింది. ప్రధానంగా ఇడుక్కి, పాలక్కడ్, మలప్పురం, పత్తణంతిట్ట, వయనాడ్ ప్రాంతాలు అత్యంత ప్రమాదకరమైన జోన్‌లో ఉన్నాయని ఆ పరిశోధన వెల్లడించింది. ఏఐ సాంకేతిక పరిజ్ఞానం సాయంతో రాష్ట్రంలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నప్రాంతాల మ్యాప్‌ను కేరళ యూనివర్శిటీ ఆఫ్ ఫిషరీస్ సిద్ధం చేసింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పరిశోధన ప్రకారం కేరళలో 43 శాతం భూభాగం భూపాతానికి గురయ్యే ప్రమాదం ఉందని తేలింది. ఇడుక్కిలో 74 శాతం, వయనాడ్‌లో 51 శాతం భూభాగం ముఖ్యంగా పర్వత ప్రాంతాల్లో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉందని ఆ సంస్థ వెల్లడించింది. 2019లో కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో కేరళ వ్యాప్తంగా 80 సంభవించాయి. 2018లో ఏకంగా 341 ఘటనలు జరిగాయి. వాటిల్లో కేవలం ఇరుక్కి జిల్లాలోనే 143 ఘటనలు జరిగాయి. 2015 నుంచి 2022 మధ్య కాలంలో మొత్తంగా 3782 ఘటనలు సంభవించగా అందులో కేవలం దక్షిణాదిలోనే 2239 ప్రమాదాలు జరిగాయి. మిగిలిన ప్రాంతాల్లో చూస్తే అత్యధికంగా పశ్చిమ బెంగాల్లో అత్యధికంగా 376 ఘటనలు జరిగాయి. 2018 నుంచి 2021 మధ్య కాలంలో కేవలం ఒక్క కేరళ రాష్ట్రంలోనే సుమారు600 మంది ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయు లయ్యారు. కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు పడటం నదులు పొంగడం మాకు అలవాటే. కానీ మంగళవారం వేకువ జామున విపరీతమైన నీటి ప్రవాహ శబ్దాలు వినిపిస్తున్నాయి. ఎప్పుడూ వినని శబ్దాలు. కేరళలో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వయనాడ్ అల్లాడిపోయింది. దీనికి తోడు కొండచరియలు విరిగిపడటంతో వందల మంది కొట్టుకుపోయారు. శిథిలాలు తవ్వి తీస్తున్న కొద్దీ శవాలు వెలుగుచూస్తూనే ఉన్నాయి.

## పురంలో పెరుగుతున్న సైబర్ నేరాలు

### ఫోన్ ఖాతాలు ఖాళీ



### ఉద్యోగం ఇప్పిస్తామంటూ ఒకరు తక్కువ పెట్టుబడికి ఎక్కువలాభం అంటూ మరొకరు - దోపిడికి గురవుతున్న వైనం

హిందూపురం, ఆగస్టు 4 సూర్య వాస్తవం:
ఇటీవల కాలంలో హిందూపురంలో పనిచేసినటువంటి సీఐ కి కు కూడా సైబర్ నెరాల బారిన పడినట్ట దాదాపు 2.5 లక్షల రూపాయలు ఫోన్ ద్వారా సైబర్ నెలగాలు దోచుకున్నట్టు సమాచారం... ఈ యేడాది మే23న శ్రీకంఠపురం సమీపంలోని మహాలక్ష్మీ లేఅవుట్లో నివాసమ ఎన్న రిటైర్డ్ ఉద్యోగికి ఓ నంబరు నుంచి ఫోన్ వచ్చింది. వాట్సప్ గ్రూపు క్రియేట్చేసి అం దులో రిటైర్డ్ ఉద్యోగులను చేర్చారు. స్టాక్ మార్కెట్లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించారు. దీంతో కొన్ని రోజులు ఆశ చూపారు. ఆశ వలలో పడిన అతను సుమారు రూ.40.60లక్షల నగదును తన ఖాతా నుంచి తాను బదిలీ చేయించుకున్నారు. కానీ రెండు మూడు రోజులు సమాధానం లేకపోవడంతో మోసపోయానని గమనించి జూన్ 28న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 20రోజుల క్రితం పట్టణంలోని వాణిజ్య కేంద్రం గా పేరుగాంచిన ఒక ఏరియా లో ఓ సిల్కు వ్యాపారికి ఒక నంబరు నుంచి కాల్ వచ్చింది . ప్రాంతీయ భాషలో మాట్లాడటంతో నమ్మాడు. తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభాలు చూపిస్తామని చెప్పడంతో వారం రోజులపాటు నగదు బదిలీ చేయగా రెట్టింపు లాభాలు చూపించాడు. అయితే 10వ రోజు ఏకంగా రూ.15 లక్షలు పంపితే మీకు రూ.30లక్షలు ఇస్తామని పదిరోజులు ఆగాలని చెప్పడంతో సిల్కువ్యాపారి బదిలీ చేశాడు. కానీ 20రోజులు గడిచినా అతనికి అటువైపు నుంచి ఫోన్ కాల్ రాకపోవడంతో అనుమానం వచ్చి ఫోన్ చేయగా స్విచ్ఎఫ్ వచ్చింది. అయితే మోసపోయానని గుర్తించి పోలీసులకు తెలిపితే తన పరువు పోతుందని మౌనం గా ఉండిపోయాడు . పది రోజుల క్రితం లేపాక్షి మం డలం ఓ గ్రామానికి చెందిన ఒకరిద్దరికి ఫోన్ వచ్చాయి. మీరు రూ.10వేలు పెట్టుబడి పెడితే రూ.20వేలు ఇస్తామని నమ్మబలికారు . వారు చెప్పిన విధంగానే నగదును లాభంతో చెల్లించాడు. వారి వద్ద నుంచి రూ.2లక్షలు చొప్పున వేయించుకుని ఫోన్ స్విచాఫ్ చేశాడు. దీంతో మూడురోజుల తరువాత తాము మోసపోయామని గుర్తించారు. కానీ విషయం బయటకు చెబితే అందరూ హేళన చేస్తారని మిన్నకుండిపోయారు. తాజాగా ముద్దిరెడ్డిపల్లి ప్రాంతంలోని భాగ్యనగర్కు చెందిన ఓ మహిళకు ఇంటివద్దే ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి కొంత మొత్తాన్ని వారి ఖాతాకు బదిలీ చేయించుకున్నాడు. ఉద్యోగంతోపాటు పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని చెప్పారు. దీంతో సదరు మహిళ ఏకంగా రూ.23లక్షలకుపైగా వారికి బదిలీ చేసింది. కానీ అక్కడి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో మోసపోయానని పోలీసులను ఆశ్రయించింది. ఇలాంటి ఘటనలు పురంలో రోజుకొకటి వెలుగు చూస్తున్నాయి.
పెరుగుతున్న సైబర్ నేరాల క్రమంలో ప్రజలు తమ డబ్బు గురించి పరేశాన్ అవుతున్నారు. ఇంట్లో డబ్బులుంటే సురక్షితం కాదని బ్యాంకుల్లో దాచుకుంటున్నారు. నేడు ఆ బ్యాంకుల్లో ఉన్న డబ్బుకు కూడా భద్రత లేకపోవడంతో భయాందోళనకు గురవుతున్నారు. ఖాతాల్లో సొమ్ము ఎప్పుడు ఏ రూపంలో వెళ్లిపోతుందోనని భయంభయం గా డబ్బులు దాచుకుంటున్నారు. మీకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఇస్తామని చెప్పడం, మీ ఆధార్ మారుస్తామనడం, పాన్ కార్డు అబ్డేట్ చేస్తామని చెబుతూ డబ్బులు కొట్టేసున్నారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి కనీసం రూ.10వేలకంటే ఎక్కువ మొత్తం గల నగదు బదిలీ విషయంలో బ్యాంకుల్లో పకడ్బందీ చేపట్టాల్సిన అవసరం ఉంది. నగదు బదిలీ అయ్యే ముందు మరోసారి ఖాతాదారునికి కోడ్ పంపడం, లేదా వారి సమ్మతి పొందడం వంటి చర్యలు చేపడితే ప్రజలు మోసాలబారినుంచి తప్పించవచ్చు. అంతేకాక గ్రామ, వార్డుస్థాయిలో సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి: డీఎస్పీ కంజక్షన్ తెలిపారు. మీకు పరిచయం లేని వ్యక్తులకు లేదా అనుమానిత కాల్స్ వచ్చినప్పుడు బ్యాంక్ ఖాతాల గురించి చెప్పడం, నగదు బదిలీ వంటివి చేయరాదు. ఎవరైనా తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం ఇస్తామని చెబితే నమ్మకూడదన్నారు . మీకు అనుమానం వస్తే వచ్చిన నంబర్లనను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని డిఎస్పి తెలిపారు.

**ఆన్లైన్ దొంగలు రెచ్చిపోతున్నాయి. రోజు ఏదో ఓ ప్రాంతంలో బాదితులు లక్షలు పోగొట్టుకుం టున్నారు. కొంతమంది చదువుకున్నవారు, మరికొంతమంది అమాయకులు సైబర్ నేరాలకు బలవుతున్నారు. దీనివల్ల వారు దోచుకున్న డబ్బు ఖాతాల్లో ఖాళీ అవుతోంది. అవగాహన కల్గించే ప్రచారాలు ఎన్ని నిర్వహిస్తున్నా ప్రజలు మాత్రం మోసపోతూనే ఉన్నారు. ప్రమాదకర లింక్లను కొత్త నంబర్లను రిసీవ్ చేయకూడదని చెబుతున్నా మీకు పరిచయం లేని వారు ఫోన్ చేసి డబ్బులపరంగా మాట్లాడిన మోసపోకూడదని ఓవైపు అవగాహన కల్పించినా ఏదో ఒకవైపు సైబర్ నేరాలకు బలవుతున్నారు.ఆన్లైన్ లావాదేవీల రావడంతో బ్యాంక్ వ్యవహారమంతా సెల్ఫోన్ చేరుతోంది. ఈ క్రమంలోసెల్ఫోన్ అడ్డంగా పెట్టుకుని సైబర్ దొంగలు దొరికినంత దోచుకుంటున్నారు. లింక్ నొక్కి ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. అదునాతన సాంకేతికత పరిజ్ఞానాన్ని ఉపయోగించి డబ్బులు తిరిగి రాబట్టుకోలేని పరిస్థితులు సృష్టిస్తున్నారు. ఇలాంటి సైబర్ నేరాలు హిందూపురంలో రోజు రోజుకి వెలుగు చూస్తున్నాయి.**

## అనకాపల్లి పార్లమెంటు అభివృద్ధికి సమగ్ర ప్రణా ళిక..

### -ఎంపీ సీఎం రమేష్ .. -త్వరలో పోలవరం నీళ్లు, -విరివిగా సెజ్ ల ఏర్పాట్లు..

విశాఖపట్నం, సూర్య వాస్తవం, ప్రతి నిధి:
విశాఖ-విజయవాడ హైవేలో అనకాపల్లి నుంచి రాజమండ్రి వరకు ఆరు లైన్ల రహదారి మంజూరైనట్లు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ తెలిపారు. తుని నుండి నర్సీపట్నం చోడవరం మాడుగుల మీదుగా కొత్తవలస వరకు రహదారి కొరకు కేంద్ర మంత్రి నితిన్ గాడ్కరి సర్వే కొరకు ఆదే శించినట్లు తెలిపారు. చోడవరం, మాడుగుల ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అనువైన స్థలాలను అధికారులు పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. అనకాపల్లి రైల్వే స్టేషన్ను మోడ్రన్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అనేక ముఖ్యమైన అంశాలును ఎంపీ ఆపై మీడియా సమావేశంలో వివరించారు.
ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతి స్తున్నామని ఎంపీ తెలిపారు. దీనికోసం పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ కు, గతంలో చంద్రబాబు ప్రయత్నం, ప్రధాని మాట, సుప్రీంకోర్టు తీర్పు ఇవన్నీ జరగటం మంచి పరిణామం అన్నారు. ఇది ఇలా ఉండగా ఈ ప్రాంతంలో మంజూరైన.. ఆర్లైన్ల రహదారిలో ఎక్కడ డైవెర్షన్ లేకుండా పట్టణాలు దగ్గర సర్వీస్ రోడ్డులతో అత్యాధునికంగా ఏర్పాటు చేస్తామని ఎంపీ తెలిపారు. తుని నుండి నర్సీపట్నం నర్ చోడవరం మాడుగుల మీదగా కొత్తవలస వరకు నేషనల్ హైవే కు సమాంతరంగా మరో కొత్త రోడ్డు ప్రతిపాదనకు కేంద్ర మంత్రి నితిన్ గట్కరి గారు ఆదేశించారన్నారు. ఈ రహదారి ఏర్పాటు అయితే పారిశ్రామికంగా అనకాపల్లి జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అవ్వకపోయినా వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు నిధులు మంజూరు చేయించే లాగా కృషి చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో రోడ్లు విస్తరణ కొత్త గ్రీన్ ఫుల్ రోడ్లు, కనెక్టివిటి రోడ్లు మీద పూర్తిగా దృష్టి సారించిందన్నారు. నియోజకవర్గం లో పండే తమలపాకులు వివిధ రాష్ట్రాలకు ఎగుమతి తవ్వుతున్నాయని.. వారి అవసరాల నిమిత్తం కొన్ని దూర ప్రాంతం వెళ్లే రైలు స్థానికంగా ఆగేలా స్టాపులు కేంద్ర మంత్రి వారిని కోరగా సాను కూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు. లిగత పర్యటనలో అనకాపల్లి జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రివర్యులు చోడవరం మరియు మాడుగుల నియో జవర్గంలో సెజ్ లు ఏర్పాటు కొరకు దాదాపు 5000 ఎకరాల వరకు ప్రభుత్వ భూములు ఉండేల చూడాలి అని డానికి అనుగుణంగా స్థలాలు పరిశీలన జరుగుతుందన్నారు. సేజ్ ఏర్పాటు జరిగితే విశాఖ చెన్నై కారిడార్ తో సమాంతరంగా ప్రాంతం అంతా అభివృద్ధి చెందుతుంది అని మరికొన్ని రోజుల్లో అనకాపల్లి వరకు పోలవరం నీళ్లు తీసుకువచ్చేలా ప్రణాళికల రూపొందిం చాలి అనే టెండర్లు పిలుపునకు సిద్ధం చేయాలని ఆదే శించామని తెలిపారు. ఉ త్తరాంధ్ర సుజల స్రవంతి కొరకు కేంద్రం నుండి గాని లేక వివిధ శాఖల ద్వారా నిధులు సమీకరించి వచ్చే రెండు మూడు ఏళ్లలో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎంపీ తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రముఖ పారిశ్రామి కవేత్తలతో సంప్రదిం పులు చేశానని. వారు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నారని ముఖ్యంగా హైడ్రోజన్ గ్రీన్ అమో నియా పరిశ్రమలు తీసుకువచ్చేలా చర్చలు జరుపుతున్నామని పరిశ్రమలకు అనుకుల మైన ప్రాంతం, డానికి తోడుగా ఎక్కువ మంది ఉపాధి పొందవచ్చని తెలిపారు. చైనా దేశంలో ఒక ప్రాంతమంతా ఫర్నిచర్ హబ్ గా ఎలా అయితే ఉందో అదేవిధంగా అనకాపల్లి ప్రాంతంలో ఫర్నిచర్ జోన్ క్లస్టర్ ఏర్పాటు చేస్తే అనేక మంది యువతకు ఉద్యోగ అవకాశం కల్పించే అవకాశం ఉంటుందన్నారు. గత కొన్ని రోజులుగా వర్షాలు కారణంగా జిల్లాలో పలు రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని తక్షణమే రోడ్లు బాగు కొరకు డిజాస్టర్ మేనేజ్మెంట్ ద్వారా నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. విశాఖపట్నం ఎయిర్పోర్ట్ నుండి అనకాపల్లికి నేరుగా రావడానికి ఆరు లైన్ల రహదారి ఏర్పాటు కొరకు దాదాపు 9 ఫ్లైఓవర్లు నిర్మించేలా నివేదిక తయారయిందని, దాదాపు 1200 కోట్ల రూపాయలతో వచ్చే వారం రెండు వారల లోపు టెండర్లు పిలుపు కొరకు ఆలోచన చేస్తున్నామని. పార్లమెంట్లో జరిగిన రెండు సమావేశాలు మన అనకాపల్లి జిల్లా కు ఎంతగానో తోడ్పడ్డాయని ఎంపీ తెలిపారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గురించి ఎంపీ మాట్లా డుతూ.. కూటమి తరపున తెలుగుదేశం నుండి అభ్యర్థి బరిలో ఉ ంటారన్నారు. రేపటిలోగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థి పేరు ప్రకటిస్తారని తెలిపారు.

## బీసీ ఉద్యోగులపై దాడులను అరికట్టండి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
రాష్ట్రంలో బీసీ ఉద్యోగులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఉప్పర.నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ను



విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి బీసీ ఉద్యోగుల దాడులు వేధింపులను కట్టడం చేయాలని వినతి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్.యూ.నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో తక్షణమే బీసీ సమగ్ర కులగణన చేపట్టి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం బీసీ రక్షణం చట్టం తక్షణమే అమలు చేయాలన్నారు. బీసీ హాస్టల్స్ కి శాశ్వత భవనాలు నిర్మించాలని, డిగ్రీ, పీజీ, పిహెచ్ డి, చదువుతున్న బీసీ విద్యార్థుల కి ప్రస్తుత ఉన్న ధరలకు అనుగుణంగా స్కాలర్ షిప్స్, స్టైఫెండ్స్ పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న అన్ని నామినేటెడ్ పదువులలో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి సామాజిక న్యాయం పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తున్న అన్ని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, టైం స్కేల్ రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ ప్రకారం నియామకాలు చేపట్టాలన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులకు 80% రాయితీ పై విత్తన పంపిణి - -వ్యవసాయ శాఖా మాత్యులు కింజరాపు

### -ఎన్డీయే ప్రభుత్వం రైతు మేలు కోరే ప్రభుత్వం

సూర్యవాస్తవం, విజయవాడ, ప్రతినిధి-:
అధిక వర్షాల కారణంగా ముంపునకు గురై పంటలు నష్టపోయిన రైతులకు 80% రాయితీపై విత్తన పంపిణి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నా యుడు అన్నారు. రైతు మేలు కోరుకునే ప్రభుత్వం కాబట్టే రైతుల కష్టాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జూన్ మరియు జూలై నెలలో సాధారణానికి మించి 48.6% అధిక వర్షపాతం నమోదు కావడం వలన ఇప్పటికే వరి ఊడ్పుల కోసం సిద్ధంగా వున్న సుమారు 1406 హెక్టర్ల నారుమళ్లు మరియు 33వేల హెక్టర్లలో నాట్లు పూర్తైన వరి పంట ముంపునకు గురైందని అన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు ఆదేశాల మేరకు మంత్రుల బృందం ముంపు ప్రాంతాల్లో , మంత్రుల బృందం, రాష్ట్ర స్థాయి అధికారులు ఇది వరకే పర్యటించి క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారని తెలిపారు. వివిధ జిల్లాల వ్యవ సాయ అధికారులు, వ్యవసాయ శాస్త్ర వేత్తలతో సమీక్షలు నిర్వహించి ముందస్తు గానే రైతుల అవసరాలకు తగినట్టుగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను తయారు చేస్తున్నామన్నారు. ముంపునకు గురై పంటలు దెబ్బతిన్న రైతులకు సత్వర సహాయంగా, వెనువెంటనే విత్తుకొనుటకు 80% రాయితీపై వరి పంట విత్తనాలను పంపిణి చేయుటకు అన్ని ఏర్పాట్లు చేశామ న్నారు. ఇందులో భాగంగా సుమారు 6356 క్వింటాళ్ల వరి విత్తనాల ను సంబంధిత జిల్లాలైన తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి జిల్లాలో గల ప్రతి రైతు సేవా కేంద్రాల వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా పంపిణి చేయటానికి సిద్ధం చేశామన్నారు. అధిక వర్షాల వలన నారుమళ్లు మరియు నాటిన వరి పంటలు దెబ్బ తిన్న రైతులు 80% రాయితీపై తమతమ గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా రాయితీ పొంది మంచి సాగు యాజమాన్య పద్ధతులు పాటించి, అధిక దిగుబడులు సాధించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

## ఆంధ్ర హాస్పిటల్స్, విశాఖపట్నంలో ఉచిత పిల్లల గుండె ఆపరేషన్లు

విశాఖపట్నం, సూర్య వాస్తవం ప్రతినిధి:-
ఆంధ్ర హాస్పిటల్స్ విశాఖపట్నం మరియు హీలింగ్ లిటిల్ హార్ట్స్, యుకె చారిటీ కలిసి ఉచిత పిల్లల గుండె ఆపరేషన్లు ఆగష్టు 5 నుంచి 7 వరకు చేయనున్నారు. డాక్టర్ రేవంత్, కార్డియాక్ సర్జన్, డాక్టర్ విక్రమ్ పిల్లల కార్డియాలిజిస్టు ఆధ్వర్యంలో ఆంధ్ర హాస్పిటల్స్ కార్డియాక్ టీమ్, ఇంగ్లాండ్ నుండి వచ్చిన డాక్టర్స్ టీంతో కలిసి ఈ క్యాంపును చేయనున్నారు. ఈ క్యాంపులో క్లిష్టమైన పిల్లల గుండె ఆపరేషన్లు చేయనున్నారు. ఇప్పటి వరకు 30 క్యాంపులు విజయవాడ ఆంధ్ర హాస్పిటల్స్ లో విజయ వంతంగా చేశారు. 4000 గుండె ఆపరేషన్లు మరియు ఇంటర్వెన్షన్స్ చేసిన అనుభవంతో మొదటిసారిగా ఇప్పుడు విశాఖపట్నంలో చేస్తున్నారు. పిల్లలకి గుండె జబ్బులు ఉన్న తల్లిదండ్రులు, పిల్లల డాకర్లు దగ్గర ఉన్న గుండె జబ్బులున్న పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటారు. ఇందుకు సంబంధించిన ఇతర సమాచారం కోసం ఈ 8886679733 /08912724777 నంబర్స్ కి ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని సేవల విభాగం బాధ్యులు .. డాక్టర్ పి. వి. రామారావు, చీఫ్ ఆఫ్ చిల్డ్రన్స్ సర్వీసెస్ మరియు డైరెక్టర్, ఆంధ్ర హాస్పటిల్స్ తెలియచేశారు.




## పారిస్ ఒలింపిక్స్‌కు తెలంగాణ అధికార బృందం

సూర్యవాస్తవం, హైదరాబాద్ ప్రతినిధి:-
ప్యారిస్ లో జరుగుతున్న ఒలంపిక్స్ 2024 ను సందర్శించేందుకు తెలంగాణ అధికార బృందం ఈరోజు బయలుదేరింది.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి నేతృత్వమ్ లో ప్రభుత్వ సలహాదారులు( క్రీడలు) జితేందర్ రెడ్డి , శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, వి సి %ఒ%ఎండీ శ్రీమతి ఏ. సోనీ బాలాదేవి ఐఎఫ్ఎస్, శ్రీ ఎన్ .ప్రకాష్ రెడ్డి ఐపీఎస్, కేంద్ర మాజీ మంత్రి ఎస్ వేణుగోపాల చారి, మరియు ఎం రవీందర్ రెడ్డిలు ఈ బృందంలో ఉన్నారు. మన క్రీడాకారులకు నైతిక మద్దతు అందించడంతోపాటు క్రీడా స్టేడియాల సందర్శన, ఒలంపిక్స్ పోటీలకు చేసిన ఏర్పాట్లు, భవిష్యత్తులో ఒలంపిక్స్ నిర్వహణకు ఉన్న అవకాశాల పరిశీలన, వివిధ దేశాలు క్రీడల్లో అభివృద్ధి సాధిం చడానికి అనుసరిస్తున్న విధానాలు, పతకాల పట్టికలో వివిధ దేశాలు ముందంజలో ఉండడానికి దోహదం చేస్తున్న కారణాలు పరిశీలించ దానికి తెలంగాణలో అత్యు త్తమ క్రీడా విధానాన్ని ప్రకటించే ముందుకు ఈ క్షేత్రస్థాయి పర్యటన చేయాలని ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది.
ఈ పర్యటన ద్వారా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశిస్తున్న క్రీడల అభివృద్ధికి చేపట్టా ల్సిన చర్యలపై ఉపయోగ పడేటట్లు, మన రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి దోహదం చేసే ఆలోచనలకు దారితీస్తుందని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేన రెడ్డి అభి ప్రాయపడ్డారు.


పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్,
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పేవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
Interlocking Pavers
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్: 7672042522, 8500425222,
8500425111.
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
ఇట్లు మీ....
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్: 76720 42522, 85004 25222,
85004 25111

## టీడీపీ నాయకుడి జన్మదిన వేడుకలు

పామిడి ( సూర్య వాస్తవం):
గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం రామగిరి గ్రామానికి



చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఆత్మా కమిటీ చైర్మన్ వడ్డే ఆనంద్ బాబు పుట్టినరోజు వేడుకలు ఆదివారం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఆర్ఆర్ రమేష్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో .రాజేష్ నాయక్ సుదర్శన్ .నారాయణస్వామి .రామాంజనేయులు .ఓబులేష్ శివ అభిరామ్ .తదితరులు పాల్గొన్నారు.

## పట్టుకోండి చూద్దాం..

**పోలీసులకు ఏ. టి.ఏం దొంగల సవాల్**

**ఏ. టీ. ఏం లు లక్ష్యంగా తెగబడుతున్న దుండగులు**

**రూ.29 లక్షలు నగదు చోరి**

**దొంగల ఆగడాలకు పోలీసులు అడ్డుకట్ట వేసేన...?**

అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం):
అనంతపురం జిల్లాల్లో ఏ.టి.ఏం దొంగతనాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. వరుస చోరీలకు పాల్పడుతున్న ఏ.టి.ఎం దొంగలు అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు వారి ఆగడాలకు అడ్డుకట్ట



వేయలేకపోతున్నారు. తాజాగా ఎస్బిఐ ఏ.టి.ఎం భారీ చోరీ జరింగింది...ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి....... అనంతపురంలో రామ్ నగర్ లోని ఎస్ . బీ.ఐ ఏటీఎంలో భారీ చోరీ జరిగింది. శనివారం అర్ధరాత్రి ఏటీఎంను గుర్తు తెలియని దొంగలు గ్యాస్ కట్టర్లతో పగులగొట్టి అందులో ఉన్న సుమారు రూ.29లక్షల నగదును ఎత్తుకెళ్లారు.ఆదివారం ఉదయం ఏటీఎంలో చోరీ జరిగిన విషయాన్ని గుర్తించిన స్థానికులు.. పోలీసులకు సమాచారమిచ్చారు. నాలుగో పట్టణ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీం ఘటనాస్థలిలో ఆధారాలను సేకరించారు. పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నార్పల్లో ఘనంగా చౌడమ్మ తల్లి జన్మదిన వేడుకలు



నార్పల సూర్య వాస్తవం: మండల కేంద్రమైన నార్పల లోని చౌడేశ్వరి దేవాలయంలో చౌడమ్మ జన్మదిన వేడుకలను ఆలయ కార్యనిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.ఆదివారం ఉదయాన్నే అమ్మవారికి అభిషేకము అర్చనలు చేసి కుంకుమార్చన చేశారు. ఆలయార్చకులు అమ్మవారిని పట్టు వస్త్రాలతోనూ బంగారు వెండి ఆభరణాలతో అలంకరించారు. భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీరాములు మాట్లాడుతూ భక్తులకు అమ్మవారిని కోరిన కోరికలు నెరవేరుతున్నాయన్నారు. తోగట వీర క్షత్రియులు అమ్మవారికి ప్రత్యేకపుజాలు చేసి భక్తులకు అన్నదానం చేశారు.

## నేడు కడపలో డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం

కడప బ్యూరో సూర్యవాస్తవం
ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సోమవారం ఉదయం



కలెక్టర్ కార్యాలయంలో, డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలు రేపు ఉదయం 9.30 నుంచి 10.30 వరకు 08562-244437 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ఇంద్రకీలాద్రిపై వైభవంగా ముగిసిన ఆషాఢ సారె కార్యక్రమం

ఇంద్రకీలాద్రిపై పవిత్ర ఆషాఢసారె కార్యక్రమం వైభవంగా ముగిసింది. ఆషాఢమాసం నెలరోజులూ దుర్గాదేవికి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు సారె పేరుతో రకరకాల కానుకలు అర్పించారు. జగన్మాతకు సారెను ఇవ్వడం వల్ల సౌమాంగళ్యం సిద్ధిస్తుందని, పంటలు బాగా పండుతాయని, ఆరోగ్యంగా ఉంటామని భక్తుల నమ్మకం. ఇంద్రకీలాద్రిపై స్వర్ణాభరణాలతో పసిడికాంతులు వెదజల్లే కనకదుర్గమ్మను ఆడపడుచుగా భావించి పిల్లాపాపలతో సహా తరలివచ్చి భక్తులు సారెను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీక్రోధి నామసంవత్సరం ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని గత నెల ఆరోతేదీ నుంచి ప్రారంభమైన ఈ పవిత్రసారె కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. తొలిరోజు ఆలయ సంప్రదాయం ప్రకారం దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం వైదిక కమిటీ, అర్చకులు కుటుంబ సమేతంగా అమ్మవారికి ఆషాఢ పవిత్రసారెను సమర్పించగా.. చివరి రోజున ఆలయ ఈవో రామారావు, ఆలయ సిబ్బంది, పండితులు, ఇతర విభాగాల యంత్రాంగం కుటుంబ సమేతంగా సారె సమర్పించారు.

## ఐ.ఎస్.ఓ గుర్తింపు కోసం ముస్తాబవుతున్న ఐసీడీఎస్

–అనంతపురం పీడీ కార్యాలయాన్ని పరిశీలించిన ప్రత్యేక బృందం

–మార్పులు, చేర్పులు సూచించిన బృందం ప్రతినిధులు

అనంతపురం (సూర్య వాస్తవం):
అనంతపురంలోని ఐసీడీఎస్ జిల్లా కార్యాలయం ఐ.ఎస్.ఓ ప్రమాణాలకు అనుగుణంగా ముస్తాబవుతోంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బీఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో కార్యాలయాన్ని సమూలంగా మార్చేస్తున్నారు. పీడీ కార్యాలయంలో ఐసీడీఎస్ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అనుబంధ ఐసీపీఎస్, చైల్డ్ లైన్, గృహ హింస నిరోధక (డీవీ సెల్) విభాగాలు ఉన్నాయి. అయితే అవన్నీ ఐ.ఎస్.ఓ ప్రమాణాలకు అనుగుణంగా మార్పులు, చేర్పుల ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది.

ప్రత్యేక బృందం పరిశీలన

ఐసీడీఎస్ జిల్లా కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి ఆదివారం ప్రత్యేక బృందం సందర్శించింది. గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ సంస్థకు చెందిన లీడ్ ఆడిటర్, కె.ఎస్.ఎన్. ప్రసాద్, కో–ఆడిటర్ సింగయ్య బృందం ఐసీడీఎస్ కార్యాలయాన్ని సందర్శించింది. అన్ని విభాగాలను పరిశీలించి ఐ.ఎస్.ఓ ప్రమాణాలకు అనుగుణంగా ఎలా ఉండాలో వివరించి ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బీఎన్ శ్రీదేవికి సలహా, సూచనలు ఇచ్చారు. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని, మరోసారి పరిశీలనకు వస్తామని పేర్కొన్నారు. నోడల్ అధికారి వనజాక్షి, సీనియర్ అసిస్టెంట్లు ధనలక్ష్మి, బాబా నూరుద్దీన్, డీసీపీఓ మంజునాథ, కౌన్సెలర్



వెంకటకుమార్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ కృష్ణమాచారి, డీవీసీ విభాగం సోషల్ కౌన్సెలర్ ఉమాదేవి, లీగల్ కౌన్సెలర్ నర్మద, శిశుగృహ మేనేజర్ దీప్తి, సఖి – వన్ స్టాప్ సెంటర్ మేనేజర్ శాంతామణి, డీఈఓ గీత, సఖి ఉద్యోగులు మంజుల, శ్రీకళ, కిరణ్, హెూంగార్డ్ మల్లికార్జున, అటెండర్ బాషా, పీడీ డ్రైవర్ జగన్, సిబ్బంది పాల్గొన్నారు.

## శంషుద్దీన్ , రోషన్ ల స్ఫూర్తి అందరికీ ఆదర్శప్రాయం

వాయనాడ్ బాధితులను ఆదుకునేందుకు హెల్ప్ గ్రూపు తో వాట్సాప్ గ్రూప్

రూ.50 వేలు వస్తు సామాగ్రి అందజేత

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
ఆ ఇద్దరు యువకులు స్నేహితులతో కలిసి ప్రతి ఏడాది సహజ సిద్ధఅందాలకు నిలయమైన వాయనాడ్ కు వెళ్తుంటారు... అయితే




ప్రస్తుతం ప్రకృతి ప్రకోపానికి వాయనాడ్ లో 320 మందికి పైగా మృత్యువాత పడ్డారు... ప్రతిసారి విడిది చేసే ఆ ప్రాంత హృదయ విదారకర పరిస్థితి చూసి చలించిపోయారు.. అయ్యో పాపం అంటూ నిట్టూర్పు వదిలి వెళ్లిపోలేదు.. మానవతా దృక్పథంతో నగరంలోని షమ్ము సెల్ పాయింట్ కు చెందిన శంషుద్దీన్ ... రోషన్ కలిసి ఉడత భక్తిగా తమ వంతు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.... హెల్ప్ వయనాడు కేరళ అనే గ్రూపును ఏర్పాటు చేసి ముందుగా తాము పది, పది వేలు వేసి స్నేహితులను తమకు తోచినంత సహాయం చేయమని అర్థించారు... మిత్రులు కూడా తమకు తోచినంత వారి అకౌంటుకు పంపించారు... మొత్తం 50వేల రూపాయలు కాగానే హెూల్ సేల్ షాప్ ల వద్దకు వెళ్లి నిత్యవసర వస్తు సామాగ్రిని కొనుగోలు చేసి బెంగళూరులోని మలయాళీ కార్యాలయం లో అందజేశారు... హెల్ప్ గ్రూపు ఏర్పాటు చేసిన శమ్ము మొబైల్స్ వారితోపాటు దాతృత్వం ప్రదర్శించిన వారంతా 25 సంవత్సరాల లోపు వాళ్లే కావడం విశేషం... ఈ యువకుల స్ఫూర్తి అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని చెప్పడంలో ఆశ్చర్యం లేదు... అందజేత కార్యక్రమంలో శంషుద్దీన్ , రోషన్ తో పాటు జమీర్, సోమశేఖర్ పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన మండల వైసీపీ కన్వీనర్ రాము

హిందూపురం ఆగస్టు 4. (సూర్య వాస్తవం)
తాడేపల్లిలోరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగాకలిసిన హిందూపురంరూరల్ వైసీపీ కన్వీనర్ సంతే బిదనూర్ రాము,ఈ సందర్భంగా ఇటీవల జరిగిన సార్వత్రికఎన్నికల తర్వాత మొట్టమొదటిసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి హిందూపురం రాజకీయ పరిస్థితులపైచర్చించారు,ఓటమి చెందినామనిఅధైర్య పడకుండా మనో ధైర్యంతో ముందుకు సాగాలని జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు రాము తెలిపారు, రాబోయేది వైసీపీ ప్రభుత్వమేనని దీన్ని దృష్టిలో పెట్టుకొనిఎన్డీఏ ప్రభుత్వం పరిపాలనపట్ల ప్రత్యేక దృష్టి సారించివారి అన్యాయాలు అక్రమాలు దౌర్జన్యాలు పట్ల ఎప్పటికప్పుడు ఎదుర్కొంటూ ప్రజలకు అండగా నిలబడాలని జగన్మోహన్ రెడ్డి సూచించి నట్లు తెలిపారు, భవిష్యత్తులో ఇటు ప్రజలకు అటు వైసిపి నాయకులు కార్యకర్తలకు వైసిపి అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చినట్లు రాము చెప్పారు హిందూపూర్ నియోజకవర్గంలో గతంలోఉన్న వైసిపి ఓట్ బ్యాంక్ ఏమాత్రం చెదరలేదని అయినా ఓడిపోవడం చాలా బాధాకరమని అయితే వైసిపి ప్రభుత్వం లో చేపట్టిన సంక్షేమ పథకాలు



ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా ఉన్నాయని రాము జగన్ తో పేర్కొన్నారు

## నా పేరుతో ఎవరు బెదిరింపులకు పాల్పడినా సహించేది లేదు

ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే నా దృష్టికి తీసుకొని రండి

పత్రిక లో వచ్చిన కథనాలను ఖండించిన ఎమ్మెల్యే

వాస్తవాలు తెలుసుకోకుండా దుష్ప్రచారం చేస్తే చట్టపరంగా ముందుకు వెళ్తాం

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరిక

అనంతపురం (సూర్య వాస్తవం):
నా పేరుతో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే భయపడాల్సిన అవసరం లేదని.. నేరుగా తనకు వచ్చి తెలియజేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే మామ... రేషన్ డీలర్ ని బెదిరించారంటూ ఓ పేపర్ లో వచ్చిన కథనం మీద ఆయన తీవ్రంగా స్పందించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఇలాంటి వార్తలు ప్రచురించడం సరైనది కాదని ఆయన హితవు పలికారు. నా బంధువులు ఎవరు ఇలాంటి పనులకు పాల్పడరని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ మీకు ఎవరైనా నా పేరు కానీ, నా బంధువుల పేర్లు చెప్పి బెదిరిస్తే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని లేదా మా కార్యాలయం



వద్దకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఎవరైనా సరే డబ్బు లేదా ఇతర వ్యాపారాల గురించి నా పేరుతో జోక్యం చేసుకుంటే ఖచ్చితంగా అలాంటి వారు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. మీకు ఎలాంటి బెదిరింపు కాల్స్ వచ్చినా ధైర్యంగా తన దృష్టికి తీసుకుని రావాలని ఆయన సూచించారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారు ఎవరైనా సరే... వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. వాస్తవాలు తెలియకుండా, నిజా నిజాలు తెలుసుకోకుండా తన పేరుతో కాని, తన కుటుంబ సభ్యులు, బంధువుల పేర్లతో బెదిరిస్తున్నారని ప్రచారం చేసే వారిపై కూడా చట్ట పరంగా ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# స్నేహితుల అపన్న హస్తం

–ఆదర్శంగా నిలుస్తున్న 2000– 2001 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు

దువ్వూరు, సూర్య వాస్తవం :
కష్టాలలో ఉన్న చిన్ననాటి స్నేహితులకు చిరు సహాయం చేస్తూ ఆపన్న హస్తము అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది ఖాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000–2001 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన బ్యాచ్.మండల పరిధిలోని పత్తూరు కు చెందిన నూనె రాజు అనే వ్యక్తి గతనెల 20వ తారీఖున గుండెపోటుతో మరణించారు. వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని తనతో పాటు చదివిన2000–2001 విద్యా సంవత్సరం బ్యాచ్ విద్యార్థులు అనుకున్నారు .తమ స్నేహితుల కష్టాలలో ఒకరికొకరు పంచుకోవాలని, పూర్తిస్థాయిలో వారి కష్టాలను తీర్చలేకపోయినా ఒకింత ఆ కష్టాలను తగ్గించేలా సహాయ సహకారాలు అందించుకోవాలని తీర్మానించుకున్నారు. అనుకున్నదే తడువుగా తమ గ్రూపులోని వారు తమకు తోచినంత డబ్బులు వేసుకొని రాజు కుటుంబానికి సహాయం అందించారు.

2000–2001 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన తన చిన్ననాటి స్నేహితులు కదిలివచ్చి అతని భార్య , కుమార్తె ,కుమారుడు లకు ఆదివారం 90,000 రూపా యలు ఆర్థిక సహాయం అందజేశారు.భవిష్యత్తులో మరిన్ని సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో 2000– 2001 విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టుకు అప్పీలు కు వెళ్తాం

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టుకు అప్పీలు కు వెళ్తామని మాల మహానాడు (కారెం శివాజీ వర్గం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లూరి గంగన్న తెలిపారు. ఆదివారం వారు ఈ విషయమై స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు తాము వ్యతిరేక మన్నారు. వర్గీకరణతో మాల, మాదిగలు దూరం




కావడమే తప్పా ఒరిగేదేమీ లేదన్నారు. అసమానతలు కూడా తగ్గవని వివరించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే బాజపా నాయకులు ఎస్సీ వర్గీకరణ చేశారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు కు వెళ్ళనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు (కారెం శివాజీ వర్గం) జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఇటికెల సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యదర్శి ఇల్లూరు శ్రీను, నాయకులు మేసా రవిశేఖర్, పెద్ద దానం, పందిటి సత్య, వారాధి ఇమ్మానియేలు, కొండాపురం మండల నాయకులు వెంకటేష్, కరుణాకర్, జోసెఫ్, మాల పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు పందిటి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## పార్వతి కొండ ఆలయంలో ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం

పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):
పత్తికొండ పట్టణంలోనీ స్థానిక డిగ్రీ కళాశాల వెనుక ఉన్న పార్వతి కొండలో వెలిసిన పార్వతి పరమేశ్వరుల ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆలయంలో కాశీ క్షేత్రం నుండి పవిత్రమైన శివలింగం తెచ్చి ఎంతో సుందరంగా



ప్రతిష్టించారు. ఒకపక్క పార్వతి విగ్రహం, మరోపక్క వరసిద్ధి గణపతి విగ్రహం, నవగ్రహామండపం నిర్మించి సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలు ప్రతిష్టించారు. ప్రతి సోమవారం రోజు పాలతో అభిషేకించి ప్రార్థించే వారికి ఎన్నో సంవత్సరాలుగా పెళ్లి అయి పిల్లలు లేనివారికి ఈ వ్రతాలు చేస్తే కచ్చితంగా పిల్లలు పుడతారని తెలియజేశారు. ఈ దేవాలయంలో ప్రతి అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని దేవాలయం నిర్మించి ఐదు సంవత్సరాల నుంచి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు . ఈ అమావాస్య కు 60వ అమావాస్యని ఆలయ కమిటీ ధర్మకర్త బిటి ఈరన్న తెలియజేశారు.

## శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధులను తనిఖీ చేసిన అదనపు ఈవో

సూర్యవాస్తవం, తిరుపతి ప్రతినిధి:
తిరుమలలోని శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లోని గ్యాలరీలను ఆదివారం సంబంధిత అధికారులతో కలిసి టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి పరిశీలించారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 4 నుండి 12 వరకు జరుగనున్న నేపథ్యంలో, నాలుగు మాడ వీధుల్లో ఉన్న వివిధ ప్రవేశ మరియు నిష్క్రమణ, హారతి పాయింట్ల గురించి తెలుసు కోవడానికి అన్ని గ్యాలరీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహన మండపం నుంచి ప్రారంభమై నాలుగు మాడ వీధుల్లోని గ్యాలరీలు, తిరుమల నంబి ఆలయం వద్ద కదిలే వంతెన, గ్యాలరీల వద్ద ప్రవేశ నిష్క్రమణ పాయింట్లు మరియు ఇతర సంబంధిత సమాచారాన్ని అధికారులు అదనపు ఈవోకు వివరించారు. ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, విజివో శ్రీ నంద కిషోర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## బీసీ ఉద్యోగులపై దాడులను అరికట్టండి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
రాష్ట్రంలో బీసీ ఉద్యోగులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఉప్పర.నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ను విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి బీసీ ఉద్యోగుల దాడులు వేధింపులను కట్టడం చేయాలని వినతి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్.యూ.నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో తక్షణమే బీసీ సమగ్ర కులగణన చేపట్టి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం బీసీ రక్షణం చట్టం తక్షణమే అమలు చేయాలన్నారు. బీసీ హాస్టల్స్ కి శాశ్వత భవనాలు నిర్మించాలని, డిగ్రీ, పీజీ, పిహెచ్ డి, చదువుతున్న బీసీ విద్యార్థుల కి ప్రస్తుత ఉన్న ధరలకు అనుగుణంగా స్కాలర్ షిప్స్, స్టైఫెండ్స్ పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న అన్ని నామినేటెడ్ పదువులలో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి సామాజిక న్యాయం పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తున్న అన్ని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, టైం స్కేల్ రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ ప్రకారం నియామకాలు చేపట్టాలన్నారు.

# కడప జిల్లాలో కరవు రక్కసి

మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

కడప, సూర్య వాస్తవం:
కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి పాత్రికేయుల సమావేశంలోమాట్లాడుతూ కడప జిల్లాలో కరవు రక్కసి కరాల నృత్యం



చేస్తోందని జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయనిఖరీఫ్ సాగు లక్ష్యం 79,115 హెక్టార్లు.వాస్తవంగా సాగు అయింది 17000 హెక్టార్లు.ఇందులోపత్తి 5722 హెక్టార్లువరి. 3259 హెక్టార్లుమొక్క జొన్న 849 హెక్టార్లుకొర్ర. 430 హెక్టార్లు.కంది 432 హెక్టార్లుమినుము 3247 హెక్టార్లువేరుశెనగ 2344 హెక్టార్లుఆముదం156 హెక్టార్లు.సోయాబీన్ 258 హెక్టార్లు.ఎండిపోయింది. 7,000 హెక్టార్లు. మిగతాది ఎండిపోవుటకు సిద్ధంగా వుంది. ఎండిపోయిన పంటను రైతులు దున్నేస్తున్నారని యెన్యూమరేషన్ చేసి ప్రభుత్వం రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు..ప్రస్తుత పరిస్థితిలో ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

## త్రాగు నీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

పంట పొలాల్లో ఉన్న బోర్ల వద్దకు త్రాగునీరు కోసం పరుగులు

మున్సిపల్ అధికారులు స్పందించి ట్యాంకర్ల ద్వారా తాగునీరు సమస్య తీర్చాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు

మైదుకూరు, సూర్య వాస్తవం:
మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం, యాపరాల పల్లె, గొల్లపల్లి ప్రాంతాలలో వారం రోజుల నుండి తాగునీరు లేక అవస్థలు పడుతున్న ప్రజలు వాటర్ ట్యాంకులు కూడా పల్లె ప్రాంతంలోకి రాకపోవడంతో పల్లె ప్రజలకు త్రాగునీరు సమస్య మరీ ఇబ్బందిగా మారిపోయింది. త్రాగునీరు బోర్లు చెడిపోవడంతో మరియు బోరు బావిలో నీటి ఎద్దడి అందక ప్రజలు తాగునీరు కోసం నాన ఇబ్బందులు పడుతున్నారని పనులన్నీ మానుకొని పంట పొలాల్లో ఉన్న బోర్ల వైపు నీటి



కోసం పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోరు రిపేర్ చేయించే వరకు మున్సిపాలిటీ నుండి ట్యాంకర్ల ద్వారా పల్లె ప్రాంతాలకు త్రాగునీరు అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## 2000 పైగా జనసేన పార్టీ సభ్యత్వం నమోదు

– నియోజకవర్గ జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య

దువ్వూరు, సూర్య వాస్తవం : జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన సభ్యత్వ నమోదు



వేగంగా నమోదు చేస్తున్నట్లు ఇప్పటివరకు రెండు వేల పైగా సభ్యత్వములు చేసినట్లు మైదుకూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య పేర్కొన్నారు. ఆదివారం దువ్వూరులోని పాశం ఎస్టేట్ లో లక్ష్మి నరసయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో 2000 పైగా జనసేన పార్టీ సభ్యత్వాలు నమోదు చేసి రికార్డ్ సృష్టించామని ఆయన తెలిపారు పార్టీ దేశాల మేరకు మరికొన్ని సభ్యత్వాలు చేస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ముద్దం రమణ, కరిముల్లా, వంశీ, రవి, రాజేష్, కృష్ణయ్య ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

### వాడ వాడల చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు

వీరబల్లి సూర్య వాస్తవం ఆగస్టు 4 ఆషాఢమాస అమావాస్య ఆదివారం శ్రీ చౌడేశ్వర జయంతిసందర్భంగా మండలంలోని మట్టి తోగటపల్లి సిటీకే తొగటపల్లి వంగిమళ్ళ ఉప్పరపల్లి రాగి మాను దీన్నే తోగటపల్లి తదితర ప్రాంతాలలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారు పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారి కి ఇతర రాష్ట్రాల నుండి కూడా తొగట వీర క్షత్రియులు, వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం కేక్ ను కట్ చేసి భక్తులకు పంచిపెట్టారు ఈ సందర్భంగా భక్తాదులు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు అనంతరం ఆలయాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సిటీకే తొగటపల్లెలో అన్నదాన కార్యక్రమం దాత తుమ్మ గింజల చంద్ర మరియు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తాలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు



# రైతు గ్రామ, గ్రామనసభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి: ఏవి రమణ

మైదుకూరు సూర్య వాస్తవం:



మైదుకూరు పట్టణం ప్రగతి జూనియర్ కాలేజీలో జరిగిన రైతు సేవా సమితి మైదుకూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిధి గా హాజరైన రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి .రమణ, ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో , రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గత మూడు సంవత్సరాలుగా ఉద్యమిస్తున్న రైతు సేవా సమితి నీ మరి ఇంత స్థాయిలో ఉద్యమించేందుకు సమితి నిర్మాణపరంగా బలోపేతం చేసేందుకు గ్రామ, గ్రామాన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అందులో భాగంగా ఈరోజు మైదుకూరు మండల రైతు సేవా సమితి నూతన అధ్యక్ష కార్యదర్శులును ఎన్నుకోవడం సమితి అధ్యక్షులుగా కురాకు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా పాములేటి నరసింహ గారిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమితి ముఖ్యమైన సభ్యులు రైతు సేవాసమితి నియోజకవర్గ అధ్యక్షుడు సహదేవుడు, పట్టణ అధ్యక్షుడు రామ్మోహన్, సుబ్బరాయుడు, రాఘవేంద్ర. నరసింహులు, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.అనంతరం రమణ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ జరిగే మైదుకూరు నియోజకవర్గ నిర్మాణ మహా సభను, సెప్టెంబర్ 14వ తేదీ జరిగే జిల్లా మహాసభల జయప్రదంలో మైదుకూరు మండలం రైతు సేవాసమితి ప్రధాన పాత్ర పోషించాలని రమణ కోరడం జరిగింది.

# సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలి

మాకు అన్యాయం జరిగితే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తాం.

మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కే.వి చలపతి

పామిడి (సూర్య వాస్తవం):
పామిడి పట్టణం అంబేద్కర్ సర్కిల్లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాల సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 .341 లను ఖూనిచేస్తూ వాటిని పరిగణలోకి తీసుకోకుండా సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తులధర్మాసనం తీర్పునివ్వడం చాలా దుర్మార్గం షెడ్యూల్ కులాలు షెడ్యూలు తెగలకు ప్రత్యేక హక్కులు పొందుపరిచే వాటిని సమూహంగా చేర్చడం జరిగింది. ఈ తీర్పును మాల జాతీయ నాయకులు 9 మంది జడ్జిల ధర్మాసనం ముందు అప్పీల్ వెయ్యబోతున్నారని. తెలియజేశారు తెలుగు రాష్ట్రాల్లోని తెలుగుదేశం పార్టీ వైఎస్ఆర్సీపీ పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ లోని మాల ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు ఉద్యమంలో కలిసి రావాలని లేనిపక్షంలో వారి ఇల్లు ముట్టడించి ఉద్యమాన్ని ఢిల్లీ వరకు తీసుకొని వెళ్తామని కలిసివచ్చే ప్రజాస్వామ్యవాదులు భారత రాజ్యాంగ పరిరక్షకులను కలుపుకొని వెళ్తామని దీనికోసం సుధీర్ఘ ప్రణాళిక రూపొందిస్తామన్నారు గతంలో ఓటు బ్యాంకు రాజకీయాలతో కేవలం విద్వేషాలతో మాల మాదిగల మధ్య చిచ్చు రగిలించి రాజకీయ లబ్ధి కోసం తెలుగు దేశం నుంచి నేడు ఎన్డీఏ ప్రభుత్వం వరకు రాజకీయాల్లో మాలలు బలి పశువులయ్యారని అయినా ఏ రాజకీయ పార్టీ అండ లేకుండా భారత రాజ్యాంగమనే ఆయుధం ద్వారా దాదాపు 30 సంవత్సరాలు పో రాటం చేయడమైనదని కారంచేడు ఉద్యమం చుండూరు ఉద్యమం ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంలో మాలల చైతన్యాన్ని మాలల ఉద్యమ స్ఫూర్తిని గమనించిన అగ్రవర్ణ రాజకీయ పార్టీలు మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టాయని దీనిలో బీజేపీ ప్రధాన పాత్ర పోషించిందని కులాల మధ్య చిచ్చు పెట్టడం బీజేపీ



కి వెన్నతో పెట్టిన విధ్యన్నారు. తక్షణమే అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలని లేనిపక్షంలో వారి కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు .కడ్డీల రాజు .ఓబులేసు .అంజి. రవి రామాంజనేయులు . రమేష్ .ప్రచండ .రాజు. శివ .జితేందర్ భార్గవ .సుధాకర్. గుత్తి రాము .వెంకట్ .పృధ్వి .ఆనంద్ . వంశీ రామాంజనేయులు యోగేశ్వర్ నంద ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## 8 వతేది నుంచి10వతేదీ వరకుశ్రీ ఏకశిలా పట్టాభిరాముల ప్రతిష్ఠ, ధ్వజ ప్రతిష్ఠ మహోత్సవం

–పాతూరు (పీరుసాబ్ పల్లె) మూడిండ్లపల్లె గ్రామములో

దువ్వూరు, సూర్య వాస్తవం :
దువ్వూరు మండలం, మూడిండ్లపల్లె మరియు (పీరుసాబ్ పల్లె) గ్రామము నందు స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం, శ్రావణ శుద్ధ చవితి గురువారం



8వ తేది నుండి శనివారము 10వ తేది వరకు (మూడురోజులు) ఏకశిలా పట్టాభిరాముల విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ ప్రతిష్ఠ కార్యక్రమములు జరుగును అని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని సమస్త భక్తజనులు, పూజా కార్యక్రమాల యందు పాల్గొని, మహానివేదన, మంత్ర పుష్ప, మహా మంగళహారతి, తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ సీతారాముల పరిపూర్ణ కృపచే సమస్త మంగళములకు పాత్రులగుదురని కోరుచున్నాము అని తెలిపారు. 8వతేది శ్రావణ శుద్ధ చవితి గురువారము ఉదయం 9–30 ని॥లకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనమ్, రక్షాబంధనము, పంచగవ్య ప్రాశన,ధీక్షాధారణ, అంకురారోపణ, నాంధీపూజ, అఖండ దీపస్థాపన, వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ, షడ్వినాయక, షోడశ మాతృకా, చతుష్షష్టి యోగినీ మంటపారాధన, సర్వతోభద్ర మండలారాధన, చతుర్వేద పారాయణ, మంత్రపుష్ప, మంగళ నీరాజనం. సాయంత్రం గాయత్రీమంత్రజవ పూజాదికాలు,గోపూజ, అగ్ని ఆవాహన.ఆవాహిత సర్వదేవతా మంత్రహోమం, మూలమంత్ర హోమం, గ్రామ బలిహరణము, జలాధివాసము, నీరాజన, మంత్రపుష్ప,చతుర్వేద ఎ పారాయణం తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో దువ్వూరు వాసి చందు మృతి..!

– మరో యువకుడికి తీవ్ర గాయాలు

దువ్వూరు, సూర్య వాస్తవం :
మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 167 జాతీయ రహదారిపై మైదుకూరు– పోరుమామిళ్ల రోడ్డు లోగల ఇందిరమ్మ కాలనీ వద్ద ఆర్టీసీ బస్సును స్కూటర్ ఢీ కొన్న సంఘటనలో దువ్వూరు మండలం నెలటూరు గ్రామానికి చెందిన చందు (18) అనే యువకుడు దుర్మరణం చెందారు.మరో యువకుడు రాజేష్ అనే వ్యక్తికి రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.
108 వాహనంలో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. క్షతగాత్రులు దువ్వూరు మండలం నేలటూరు కు చెందిన చందు, రాజేష్ లుగా గుర్తించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు మైదుకూరు పోలీసులు తెలిపారు. మృతదేహంను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా చేయించారు. చందు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, టిడిపి నాయకులు పోలిమేర అమర్నాథ్ రెడ్డి 5000 రూపాయలు రూపాయలు అంత్యక్రియలకు, గాయపడ్డ రాజేష్ తిరుపతి హాస్పిటల్ కు వెళ్లేందుకు, అంబులెన్స్ ఖర్చుల కోసం మరో 5000 రూపాయలు అందించారు.



# చేనేత రంగం పూర్వ వైభవానికి కృషి చేయాలి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):
చేనేత రంగం పూర్వ వైభవానికి కృషి చేయాలని అఖిల భారత



పద్మశాలీయ సంఘం ఉపాధ్యక్షుడు వద్ది నరసింహులు తెలిపారు. స్థానిక రామేశ్వరంలోని భద్రావతి భావన్నారాయణ స్వామి ఆలయంలో ఆదివారం కడప జిల్లా పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేతల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. చేనేత రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కడప జిల్లా పద్మశాలీయ సంఘం అధ్యక్షప్రధాన కార్యదర్శులు చెన్నా వెంకట కృష్ణయ్య, వెంకట నరసింహామూర్తి మాట్లాడుతూ పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో చేనేతల సంక్షేమానికి తమవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. చేనేతల సమస్యలను పరిష్కరానికి, ప్రభుత్వం నుంచి చేనేతలకు అందాల్సిన లబ్ధికోసం కృషి చేస్తామన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన 60 సంవత్సరాలు పైబడి ఇంకా చేనేత వృత్తి కొనసాగిస్తున్న 10 మంది దంపతులను సత్కరించి, చీరజాకెట్, పంచషర్టను అందించారు. కార్యక్రమంలో రామేశ్వరం పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షుడు మేరువ పెంచలయ్య, అఖిలభారత పద్మశాలి సంఘం సభ్యులు నందం లక్ష్మణకుమార్, చెన్నాచంద్రబాబు, పద్మశాలి కార్పోరేషన్ మాజీ చైర్మన్ జింకా విజయలక్ష్మి, కడప జిల్లా పద్మశాలీయ సంఘం మహిళా అధ్యక్షురాలు గునిశెట్టి సునందన రాజశేఖర్, జిల్లా డాక్టర్స్ విభాగం అధ్యక్షుడు తనికంటి మునిరాంప్రసాద్, సంఘం జిల్లా కోశాధికారి భోగా ఆనంద్, పట్టణాధ్యక్షుడు అగ్గారపు శ్రీనివాసులు, వద్దిబాలుడు, జానకిరామయ్య, సింగరయ్య. మునిస్వామి, సదానంద, పద్మశాలీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## మానవతా సేవాసంస్థ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 205 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం
లక్కిరెడ్డిపల్లి మానవతా సేవాసంస్థ మరియు,లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో అదిశ్రీ నూకల రవీంద్ర పర్యవేక్షణలో దాదాపు 250 మందికి డాక్టర్ వంశీ కృష్ణ,డాక్టర్ రవితేజ, గౌరీ శంకర్ గారి ద్వారా నలందా విద్యానికేతన్ పాఠశాల నందు కంటి పరీక్షలు నిర్వహించినట్లు



మానవతా చైర్మన్ ఏఎస్ బాలసుబ్రమణ్యం తెలిపారు. వీరిలో 49మందికి ఆపరేషన్స్ కొరకు తిరుపతి కి ఉచితంగా 6 వతేది తీసుకోని వెళ్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మానవతా సేవా సంస్థ కేంద్ర కమిటీ సభ్యులు వై. ప్రసాద్ యాదవ్, కో చైర్మన్ యన్.శివశంకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి,జోన్ చైర్మన్ మహ్మహాద్, మండల అధ్యక్షులు రమణారావు,కోశాధికారి పి.రవిశంకర్ ,జిల్లా సభ్యులు బి రామాంజనేయులు, యమ్ రమణ, వీరనాగిరెడ్డి, డాక్టర్ సఫి నాయక్, పక్కిరయ్య,లయన్స్ క్లబ్ మెంబెర్స్ : లయన్ పవన్ కుమార్ నాయుడు లయన్ రామ్ మోహన లయన్ వెంకటరామిరెడ్డి లయన్ చాంద్ బాషా,అరవింద్ హాస్పిటల్ సిబ్బంది,మానవతా సిబ్బంది,లయన్స్ సిబ్బంది,పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడంలో విద్యార్థి, యువత భాగస్వామ్యం కావాలి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):
డగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడంలో విద్యార్థి, యువత భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి సూచించారు. ఆదివారం కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ముద్రించిన ఓ విద్యార్థి, యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం అనే పోస్టర్ ను నియోజకవర్గ పరిధిలోని కామనూరులోని ఆయన నివాసంలో, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం పాటు పడదామని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ అనుబంధ విద్యార్థి




విభాగం టిఎన్ఎస్ఎఫ్ చైతన్యం చేయడం అభినందనీయమని కొనియాడారు.
అనంతరం టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ మాట్లాడుతూ విద్యార్థి యువతను డ్రగ్స్ మత్తు పదార్థాలు వంటి చెడు వ్యసనాల నుండి మంచి సన్మార్గం వైపు నడపడం కోసం టిఎన్ఎస్ఎఫ్ అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం తమ బాధ్యత అన్నారు.
ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చేతన్ కుమార్ రెడ్డి, ప్రొద్దుటూరు టిఎన్ఎస్ఎఫ్ ఇంచార్జ్ రాజేష్, డాక్టర్ జీ.వర కుమార్, మురళి తదితరులు ఆవిష్కరించారు.

## ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ఆషాడ మాస అమావాస్య నాడు చౌడేశ్వరి దేవి జయంతిని పురస్కరించుకుని ఆదివారం ప్రొద్దుటూరు లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని పలు ఆలయాల నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.



తెల్లవారు జాము నుంచి ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. అన్ని చౌడేశ్వరిదేవి ఆలయాల వద్ద భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. స్థానిక సుబ్బిరెడ్డి కొట్టాలలోని చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారికి విశేష అలంకరణ చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి క్యూలో నిలిచారు. సుబ్బిరెడ్డి కొట్టాలలోని చిన్నచౌడేశ్వరిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు అలంకరణ, అమ్మవారి భక్తి గీతాలు ఆలపించి భజనలు చేశారు. స్థానిక వసంతపేటలోని చౌడేశ్వరిదేవి ఆలయంలో జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. భక్తులకు అన్నప్రసాద వినయోగం చేశారు. ఆర్టీపీపీ రోడ్డులోని అష్టభుజ మహాచౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. స్థానిక వినాయకనగర్లోని చౌడేశ్వరిదేవి ఆలయంలో, ఆర్ట్స్ కళాశాలరోడ్డులోని చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, జపహోమాదులతో పాటు భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్ను పూలతో సుందరంగా అలంకరించారు. అన్ని చౌడేశ్వరిదేవి ఆలయాలలో అమ్మవారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కొన్ని ఆలయాల నిర్వాహకులు సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహానికి గ్రామోత్సవం నిర్వహించారు.

## అగస్త్యేశ్వర స్వామికి సహస్రనామ భస్మార్చన

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):
స్థానిక అగస్త్యేశ్వరాలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రదోష కాల సమయంలో పంచామృత నానావిధ సుగంధ ద్రవ్య రుద్రాభిషేక సహితముగా స్వామివారికి సహస్రనామ భస్మార్చన భస్మహారతి అమ్మవారికి కుంకుమార్చనలు ఆలయ ఈ.ఓ అండ్ సహాయ కమీషనర్ శంకర బాలాజీ, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి అమ్మవార్లని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు

బంగారుపాళ్యం సూర్య వాస్తవం:

బంగారుపాళ్యం మండలం తిమ్మోజిపల్లె గ్రామంలో వెలసియున్న శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఆషాఢమాసం అమావాస్య



పర్వదినం శుభసందర్భంగా ఆదివారం స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు దేవస్థానం ధర్మకర్తలమండలి నిర్వాహకులు యస్.నరసింహులు నాయుడు, వి.రాజేంద్రనాయుడు, పి.రాజేంద్రనాయుడు, పి.రామూర్తినా యుడు , కె.ప్రభాకరరెడ్డి, మహిళ భక్తులచే యజ్ఞం గణపతి హోమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుస్సా నాగరాజ గౌడ్, దండువారిపల్లె చౌకదుకాణం డీలర్ వై.సుదాకర్ రెడ్డి తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాలిరెడ్డిపల్లి గ్రామ ప్రజల విందుక, ఇంచార్జి ముక్కా రూపానందరెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్ హాజరు

రైల్వే కోడూరు/ఓబులవారిపల్లె సూర్య వాస్తవం,

హొనియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలో బాలిరెడ్డి పల్లి గ్రామ ప్రజల ఆహ్వానాన్ని ననుసరించి ,పలు దేవాలయాలు దర్శించిన తర్వాత రామిరెడ్డి,గజ్జల రమణారెడ్డి, నాగరాజహొఏర్పాటుచేసిన విందుకు ముఖ్య అతిథులుగాహొ రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జి







ముక్కారూపానంద రెడ్డిహొ, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ లు హాజరయ్యారు.అనంతరం బాలిరెడ్డి పల్లి గ్రామ ప్రజలు ముక్కారూపానంద రెడ్డిని, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ని శాలువాలతో , పూలమాలతో సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, తల్లెం రమణారెడ్డి, గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమిహొ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ఫైనాన్సర్ల వేధింపులకు ఆటో డ్రైవర్ ఆత్మహత్య

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

ఫైనాన్సర్లు వేధింపులకు గురి చేయడంతో ఆటో డ్రైవర్ పురుగు మందు తాగి ఆత్మహత్య చేసు కున్నాడు. ఆదివారం కురబలకోట మండలంలో జరిగిన విషాదకర ఘటనపై మృతుని కుటుంబీకులు ముదివేడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పై ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపిన వివరాలు.. మండలంలోని ముదివేడు పడమట దళితవాడలో కాపురం ఉంటున్న మారెప్ప కొడుకు వెంకటరమణ (35), ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద తీసుకున్న అప్పు వారం వారం కట్టలేకపోవడంతో వారి వేధింపులు అధికమయ్యాయి. దీంతో మనస్థాపం చెందిన వెంకటరమణ తరచూ స్థానికంగా దొరికే నాటు సారా తాగి వచ్చి ఇంట్లో మదనపడుతున్నాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆదివారం సారా తాగి ఆ మత్తులో విషం తాగేసి ఆత్మహత్యా యత్నానికి పాల్పడడంతో బాధితున్ని కుటుంబీకులు మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించే లోపే వెంకటరమణ మృతి చెందాడు. అతని కుటుంబీకులు గ్రామంలో నాటుసారా అధికంగా అమ్మడంతో తాగొచ్చి మత్తులో విషం కలుపుకుని తాగడానికి తెలిపారు. వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదుపై ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## శ్రీ సిటీ అభివృద్ధిలో భాగంగా పలువురు ఏపీ మంత్రులను కలిసిన శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నా రెడ్డి

శ్రీసిటీ,సూర్య వాస్తవం ప్రతినిధి.

రాష్ట్ర రాజధానిలో తన రెండు రోజుల పర్యటనలో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పలువురు రాష్ట్ర మంత్రులను







మర్యాదపూర్వకంగా కలిశారు.ముఖ్యమంత్రితో భేటీ అనంతరం పలువురు క్యాబినెట్ మంత్రులతో సమావేశమై చర్చించారు. వీరిలో వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ తో పాటు గతంలో తనతో, శ్రీసిటీతో సాన్నిహిత్యం వున్న పట్టణాభివృద్ధి,పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,ఆరోగ్య కుటుంబ సంక్షేమం,వైద్య విద్య మంత్రి సత్య కుమార్ యాదవ్,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి డాక్టర్ పి.నారాయణ,దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి వున్నారు.మంత్రులతో చర్చల సమయంలో,శ్రీసిటీ ప్రస్తుత స్థితి,కొనసాగుతున్న మరియు చేపట్టనున్న వివిధ పారిశ్రామిక ప్రగతి ప్రణాళికలను వారికి వివరించారు.శ్రీసిటీని సందర్శించి పురోగతిని ప్రత్యక్షంగా చూడాలని ఆయన మంత్రులను ఆహ్వానించారు.ఆహ్వానం పట్ల వారు సానుకూలంగా స్పందించారు.

పారిశ్రామిక కేంద్రం అభివృద్ధిని పరిశీలించడానికి ఆసక్తిని వ్యక్తం చేశారు.తన రెండు రోజుల పర్యటన విజయవంతంగా ముగిసిందని,పారిశ్రామిక వృద్ధి మరియు ఉపాధి సృష్టిలో కీలకమైన పలువురి వ్యక్తులను కలవడం,వారి మద్దతు పొందడం సంతోషంగా ఉ ందంటూ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

శ్రీపండిట్ జవహర్ లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ 1983-84 సంవత్సరం పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా



నిర్వహించారు. ఆదివారం హైస్కూలు విద్యను పూర్తి చేసుకున్న 40 ఏళ్ల తర్వాత కూడా తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అందరూ ఒక చోటు కలసి స్నేహితుల దినోత్సవాన్ని మిత్రులందరూ తిరుపతికి చేరుకుని కోలాహలంగా గడిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పాత స్మృతులను తలుచుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా 1983 - 84 పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కందారపు మురళి, ప్రధాన కార్యదర్శి కేవల్ వర్మలు ప్రసంగిస్తూ 40 ఏళ్ల తర్వాత కూడా తాము ప్రతి ఏడాది కలుసుకుంటున్నామని, ఒకరి కష్ట సుఖాలను మరొకరు పంచుకుంటున్నామని మిత్రుల మధ్య ఏర్పడిన ఈ బంధం అనేక రకాలైన వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారానికి తోడ్పడే సాధనంగా తమ సంఘం తయారైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పగడాల అర్జున్, ట్రెక్కింగ్ బాలు, ఆర్ఆర్ శ్రీనివాస్, శ్రీనివాసులు, సురేంద్ర, ముని, డాక్టర్ రామ్ కుమార్, డాక్టర్ కిషోర్, డాక్టర్ శ్రీనివాసులు, ప్రొఫెసర్ రమేష్, షఫీ, ఆలీ ఖాన్, సుబ్రహ్మణ్యం, మన్నేపల్లి బాలకృష్ణ, కందారపు సురేంద్ర, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, విజేవి సురేష్, కెబి శ్రీనివాస్, బివి రాయ్ పాల్గొన్నారు.

## అవినీతిమయమైన విద్యుత్ శాఖ...

### షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులలో భారీ అవకతవకలు...
### పత్రిక ప్రకటనలు ఇవ్వకుండానే ఇంటర్వ్యూలు...
### 175 పోస్టులకు కోట్లు చేతులు మారిన వైనం...
### తమ వద్ద ఉన్న పక్కా ఆధారాలతో విద్యుత్ శాఖ అవినీతి ని బట్టబయలు చేస్తాం..

టౌన్ సూర్య వాస్తవం ఆగస్టు 4 అనంతపురం

అనంత విద్యుత్ శాఖ అవినీతిమయమైంది. ఒక అధికారి పై తాజాగా అవినీతి బండారం బయటపడుతోంది. విద్యుత్ శాఖ లో షిఫ్ట్ ఆపరేటర్లు పోస్టుల్లో దాదాపు రెండు సంవత్సరాల నుండి 175 పోస్టులు ఇచ్చి కొన్ని కోట్లలో స్కాం జరిగినట్టు తోటి ఉద్యోగులు చర్చించడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం పని చేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులో భారీగా అవుకతోకలు జరిగినట్టు తెలుస్తుంది ఇది బయటపడటంతో కొంతమంది భయభ్రాంతాలకు గురవుతున్నారు. అని ఉద్యోగస్తులు చర్చించుకుంటున్నారు అంటే వాళ్లకు కూడా వాటాలు ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఆపరేటర్ పోస్టులకు ఎప్పుడు ఇంటర్వ్యూ జరపలేదు. ఏ పత్రికలో ఎలాంటి ప్రకటన ఇవ్వలేదు. సిఎండి నుంచి ఎన్ని పోస్టులు రిలీజ్ చేశారు. ఎంతమందిని తీసుకున్నారు..? ఈ పోస్టులకు సంబంధించిన ఇంటర్వ్యూ లేకుండా ఎలా తీసుకున్నారు అన్న ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. దీనిపై సిఎండి ,జే ఎం డి విజిలెన్స్ , ఎసిబి,మరియు సిబిఐ,వారి ఎంక్వయిరీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. తమ వద్ద ఉన్న పక్కా




ఆధారాలతో మరో కథనంలో విద్యుత్ శాఖ అవినీతి బాగోతాన్ని బయటపెడతాం.

## ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయండి

కడప బ్యూరో సూర్యవాస్తవం

భారత విద్యార్థి సంఘం (ఎస్ఎఫ్ఐ) ఈనెల 7, 8 తేదీలలో జరగబోయే జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని మాజీ ఆరోగ్యశాఖ



మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి చేతుల మీద కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహుల్ మాట్లాడుతూ దేశంలో విద్యార్థులకు సమస్య పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ ఈనెల 7 8 వ తేదీ జిల్లా ప్లీనరీ సమావేశం జయప్రదం చేయాలని, కడప జిల్లాలో అనేక ప్రాంతాలలో హాస్టల్, పాఠశాలలు, కళాశాలలో యూనివర్సిటీలలో చదువుతున్న విద్యార్థులకు వారి సమస్యలు తెలుసుకుంటూ వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయటానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని, ఈ సమావేశాన్ని విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాబోవు రోజుల్లో రాష్ట్రంలో అదేవిధంగా జిల్లాలో విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం కొత్త నాయకత్వం ముందుకు రావాలని, అదేవిధంగా విద్యాహక్కులను కాపాడే విధంగా నాయకత్వం కృషి చేయాలని, విద్యార్థులు చైతన్యం కలిగించే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు అభినయ్ పాల్గొన్నారు.

## రాతి కూసాలు విరగగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

### శ్రీనివాసులు రెడ్డి బత్తినవాండ్లపల్లె

రాయచోటి సూర్య వాస్తవం

వీరబల్లె మండలంలోని మట్లి గ్రామపంచాయతీ బత్తిన వానపల్లి సమీపాన గల గంగమ్మ గుడి వెనుక భాగాన పొలంలో అదే గ్రామానికి చెందిన బత్తిన వానపల్లె శ్రీనివాసులు రెడ్డి పొలంలో కూసాలు విరగగొట్టిన అరిపే చర్యలు తీసుకోవాలని ఆయన రాయచోటి రూరల్ సిఐతో పాటు వీరబల్లె ఎస్సై చంద్రమోహన్ ను కూడా ఆశ్రయించినట్లు తెలిపారు. తమ పొలంలో గత కొన్ని ఏళ్ళ క్రితం సర్వేయెర్ ను తీసుకొచ్చి సర్వే చేయించుకొని తమ ఆదీనంలో ఉన్న పొలం వరకు తాము హద్దులు చూసుకొని రాతి కూసాలు నాటుకున్నామని తమకు గిట్టని వారు అదే గ్రామానికి చెందిన మడితాటి సుజాత కృష్ణారెడ్డి ఆంజనేయులు రెడ్డిలు రాత్రి పూట కూసాలు విడగొట్టి తాము విరగగొట్టలేదని చెబుతూ అదే గ్రామస్తులు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారని సంబంధ పోలీసులు విచారించి కుసాలు విరగొట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయమే ఎస్సై చంద్రమోహన్ ను వివరణ కోరగా కూసాలు విరగొట్టిన వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు



## రాష్ట్ర మంత్రులకు పులిగోరు సన్మానం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలను టిడిపి నేతలు సన్మానించారు. తిరుమల పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పార్థసారధిని ఆదివారం యాదవ్ భవన్ వద్ద టిడిపి రాష్ట్ర నేత, తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీ కృష్ణారెడ్డి స్వాగతం పలికి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని పులిగోరు మురళీకృష్ణ రెడ్డిని కలసి





ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పులిగోరు మురళీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. త్వరలో ప్రకటించనున్న నామినేటెడ్ పదవుల్లో పార్టీ కోసము అభ్యర్థుల గెలుపు కోసము కృషి చేసిన వారికి సముచిత స్థానం కల్పించాలని పులిగోరు మురళీకృష్ణ రెడ్డి కోరారు. మంత్రులను కలిసిన వారిలో ఈతమాకుల హేమంత్ యాదవ్, భరణి యాదవ్, శరత్, మహేష్ పాల్గొన్నారు.

## మంత్రికి ఎమ్మెల్యే సత్కారం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :

రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని ఘనంగా సత్కరించారు. తిరుపతి పర్యటనలో భాగంగా ఆదివారం పద్మాకి అతిథి గృహానికి



చేరుకున్న మంత్రిని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, నగర అధ్యక్షులు చినబాబు, ఆరణి మదన్, మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.

నియోజకవర్గంకు ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో తిరుపతికి ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు.

## కేంద్రమంత్రికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :

కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కు ఎమ్మెల్యే ఆరణి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం మంత్రిని



కలసి ఆరణి జగన్ లు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి ప్రతిమను అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. తిరుపతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి శ్రీనివాస వర్మ హామీ ఇచ్చారు.

## శ్రీనివాస వర్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తవ బిజెపి నాయకులు

ఐరాల సూర్య వాస్తవం:

ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దర్శనానికి ఆదివారం విచ్చేసిన కేంద్ర మంత్రివర్యులు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజా శ్రీనివాస వర్మకు జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు ఆధ్వర్యంలో తవణంపల్లి మండల బిజెపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కేంద్రమంత్రి శ్రీనివాస వర్మను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తవణంపల్లి మండలం నుండి సుజిత్ రెడ్డి, చంద్రమోహన్, గోపీనాథ్ రెడ్డి, మురుగ తదితరులు పాల్గొన్నారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## నిజంగానే బాలీవుడ్ ఆఫర్ రిజక్ట్ చేసిందా.?

అత్యంత తక్కువ సమయంలో ఎక్కువ పాపులారిటీని సంపాదించుకుంది అందాల తార శ్రీలీల. పెళ్లి సందడి మూవీతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ చిన్నది తొలి సినిమాతోనే తనదైన అందంతో కుర్రకారును కట్టిపడేసింది. దీంతో ఈ



బ్యూటీకి వరుసగా ఆఫర్లు క్యూ కట్టాయి. కెరీర్ తొలినాళ్లలోనే ఎంతో మంది అగ్ర హీరోల సరసన నటించే అవకాశాన్ని సొంతం చేసుకుందీ చిన్నది. ఇక తాజాగా ఏకంగా పవన్ కళ్యాణ్‌తో నటించే లక్కీ ఛాన్స్‌ను సైతం కొట్టేసిందీ చిన్నది. ఇదిలా ఉంటే శ్రీలీలాకు బాలీవుడ్‌లో నటించే అవకాశం దక్కించుకున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. బాలీవుడ్ హీరో వరుణ్‌ధావన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న సినిమాలో శ్రీలీల హీరోయిన్ కన్ఫామ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై చిత్ర యూనిట్ అధికారికంగా స్పందించింది. శ్రీలీల నటిస్తోందని వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పారు. చిత్ర నిర్మాత రమేష్ ఈ విషయమై స్పందిస్తూ.. తాము ఈ చిత్రంలో హీరోయిన్ కోసం ఇప్పటి వరకు ఎవరినీ సంప్రదించలేదని, ప్రస్తుతం కేవలం తొలి షెడ్యూల్ మాత్రమే పూర్తయిందని చెప్పుకొచ్చారు.



## గొప్ప మనసు చాటుకున్న రష్మిక

కేరళను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల పునర్నిర్మాణం, పునరావాసం కోసం కేరళ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధికి సామాన్యులు, సెలబ్రిటీలు భారీ ఎత్తున విరాళాలు అందిస్తున్నారు. ఇప్పటికే సూర్య, జ్యోతిక, కార్తీలు 50 లక్షలు ఇవ్వగా.. దుల్కర్ సల్మాన్ 10, ముమ్మట్టి 15, కమల్ హాసన్ 25 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. అలాగే టాలీవుడ్ నుంచి నాగవంశీ 5 లక్షల రూపాయల సాయం ప్రకటించగా తాజాగా రష్మిక మందన్న 10 లక్షల విరాళం ఇచ్చింది.

## 4 రోజుల పాటు కారులోనే పడుకున్నా!

'సందీప్ సంధుతో విడాకుల తర్వాత అనేక ఆర్థిక ఇబ్బందులను ఫేస్ చేశాను. ఆ సమయంలో నేను ఓ ఇల్లు కొనుక్కున్నా. అందుకురూ.2.5 కోట్ల లోన్ తీసుకున్నాను. అది కాకుండా రూ.3.25 – రూ.3.5 కోట్ల అప్పు ఉంది. అంతా బాగానే జరుగుతుందని అనుకుంటున్న సమయంలో ఒక్కసారిగా నా పరిస్థితి పూర్తిగా మారిపోయింది.. ఇల్లు లేక నాలుగు రోజుల పాటు రోడ్డు మీదే ఉన్నాను. నా దగ్గర %ూబనఱ ూా%6 కారు ఉంది. ఆ కారులోనే పడుకునేదాన్ని. నా బట్టలు, సామాన్లు అన్నీ నా మేనేజర్ ఇంట్లో పెట్టాను.. నా కుటుంబంతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి..రూ.20 పెట్టి రిక్షావాలా దగ్గర భోజనం చేసేదాన్ని. ప్లాస్టిక్ కవర్‌లో పప్పు, అన్నంతో పాటు రెండు రోటీలు కూడా ఇచ్చేవాడు. అప్పుడప్పుడూ దాంట్లో కొన్ని రాళ్లు కూడా వచ్చేవి. కానీ నాకు అది తప్ప మరో దారి లేదు. ఆ నాలుగు రోజులు నరకం చూశాను. విడాకుల తర్వాత నన్ను నా ఫ్రెండ్స్ చూసే తీరు కూడా మారిపోయింది. నేను ఎక్కువగా మాట్లాడేదాన్ని కాదు. నా చుట్టూ ఓ బరి గీసుకుని ఉండేదాన్ని. నేను తీసుకున్న నిర్ణయాలన్నింటినీ నా కుటుంబం తప్పు బట్టింది.. ఎలాగోలా నా అప్పులు తీర్చేశాను. అయితే ఆ భయం మాత్రం పోలేదు.. సరిగ్గా నిద్ర పట్టదు. నిరంతరం పనిచేస్తూనే ఉంటాను. ఒకానొక సమయంలో చచ్చిపోవాలని కూడా అనిపించింది. అయితే యోగా చేయడం వల్ల అలాంటి ఆలోచనల నుంచి బయటపడ్డాను.. అప్పుడు తీర్చడానికి రూ.15 లక్షలు పెట్టి కొన్న కారుని, రూ.12 లక్షలకే అమ్మేశాను.. ఆ తర్వాత కొన్నిరోజులకు ఇన్నోవా కారు కొన్నాను. ఆడీ కంటే ఇన్నోవాలో పడుకోవడం చాలా కంఫర్ట్‌గా ఉంటుంది..' అంటూ నవ్వేసింది హిందీ సీరియల్ నటి రష్మీ దేశాయ్..





## ఉత్తమ నటుడిగా నాని..

### ఉత్తమ చిత్రంగా బలగం 69వ శోభ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ 2024 ప్రకటన

69వ శోభ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ 2024 వేడుక శనివారం రాత్రి హైదరాబాద్ నగరంలోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా జరిగింది. ప్రతి ఏడాది మాదిరిగానే.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ చిత్ర పరిశ్రమలలోని నటీనటులు, సంగీతకారులు, దర్శకులు, సాంకేతిక నిపుణులకు అవార్డులను అందజేశారు. ఈ వేడుకకు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ వేడుకకు సినీ నటులు సందీప్ కిషన్, ఫరియా అబ్దుల్లా, యాంకర్ వింధ్య హోస్ట్‌లుగా వ్యవహరించారు. ఈ వేడుకల్లో పలువురు నటీనటుల ప్రదర్శనలు అలరించాయి. తెలుగులో నాని నటించిన దసరా, వేణు యెల్దండి తెరకెక్కించిన బలగం, సాయి రాజేష్ దర్శకత్వం వహించిన బేబీ చిత్రాలకు అవార్డుల పంట పండింది. బలగం ఉత్తమ చిత్రంగా నిలవడమే కాకుండా.. ఆ చిత్ర దర్శకుడు వేణు ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. అలాగే బలగంలో నటించిన రూపా లక్ష్మి.. ఉత్తమ సహాయ నటిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక, దసరా చిత్రంలో నటనకు గానూ.. నాని ఉత్తమ నటుడిగా, కీర్తి సురేష్ ఉత్తమ నటిగా అవార్డులు సొంతం చేసుకున్నారు. నానితో దసరా, హాయ్ నాన్న చిత్రాలను తెరకెక్కించిన దర్శకులు.. శ్రీకాంత్ ఓదెల, శౌర్యువ్‌లు ఇద్దరూ ఉత్తమ పరిచయ దర్శకుడి అవార్డును అందుకున్నారు. సాయి రాజేష్ తెరకెక్కించి బేబీ చిత్రం.. క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ చిత్రంగా నిలవడమే కాకుండా, పలు విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది.

తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఫిల్మ్‌ఫేర్ విజేతలు వీరే..

ఉత్తమ చిత్రం – బలగం


ఉత్తమ దర్శకుడు– వేణు యెల్దండి (బలగం)

ఉత్తమ చిత్రం (క్రిటిక్స్)– సాయి రాజేష్ (బేబీ)

ఉత్తమ నటుడు – నాని (దసరా)

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in





## పారిస్ ఒలింపిక్స్ లో లక్ష్యసేన్ ఓటమి..

పారిస్ ఒలింపిక్స్ లో భారత బ్యాడ్మింటన్ స్టార్ లక్ష్యసేన్ తీవ్ర నిరాశ పరిచాడు. బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో విభాగంలో సెమీ ఫైనల్స్‌లో ప్రపంచ నెంబర్ 2 ర్యాంకర్, డెన్మార్క్ ఆటగాడు విక్టర్ అక్సెల్సెన్ చేతిలో ఓటమిని చవిచూశాడు. దీంతో కాంస్య పతకం కోసం లక్ష్యసేన్ మరో మ్యాచ్ ఆడనున్నారు. మ్యాచ్ ప్రారంభంలో లక్ష్యసేన్ అద్భుతంగా రాణిస్తూ.. డెన్మార్క్ ప్లేయర్‌పై ఒక దశలో లక్ష్యసేన్ అధిపత్యం కనబర్చాడు. అయితే, స్కోర్ 18- 13 ఉండగా.. తొలిసెట్‌ను లక్ష్యసేన్ గెలుచుకుంటాడని అందరు అనుకున్నారు.. కానీ అనుహ్యాంగా డెన్మార్క్ ప్లేయర్ విక్టర్ అక్సెల్సెన్ చివరి దశలో పుంజుకుని 22- 20 తేడాతో మొదటి సెట్‌లో విజయం సాధించాడు. ఇక, రెండో సెట్‌లో లక్ష్యసేన్ తొలి పాయింట్లను గెలుచుకోగా.. 7-0తో ఉండగా విక్టర్ అక్సెల్సెన్ ఒక్కసారిగా పుంజుకుని స్కోర్‌ను 8- 8 సమం చేశాడు. ఆ తర్వాత ఆఫ్ సెట్ పూర్తయ్యే టైమ్ కి ఇద్దరి స్కోర్ 11-11తో ఉ ంది. చివరిగా రెండో సెట్‌ను 21- 14 తేడాతో డెన్మార్క్ ప్లేయర్ అక్సెల్సెన్ గెలుచుకుని ఫైనల్స్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. కాగా, లక్ష్యసేన్ రేపు కాంస్య పతకం కోసం మలేషియా ఆటగాడు లీజీ జియాతో తలపడనున్నాడు.



## ఉత్కంఠ పోరులో భారత హాకీ జట్టు విజయం

పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత హాకీ టీమ్ సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. ఆదివారం ఉత్కంఠగా సాగిన క్వార్టర్ ఫైనల్లో భారత్ షూటౌట్‌లో 4–2 తేడాతో గ్రేట్ బ్రిటన్‌ను ఓడించింది. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో గోల్ కీపర్ శ్రీజేష్ అసాధారణ ప్రదర్శనతో భారత్ విజయాన్నందుకుంది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు 1–1 సమంగా నిలవడంతో షూటౌట్ ద్వారా ఫలితాన్ని తేల్చారు. భారత్ తరఫున హర్మన్‌ప్రీత్ కౌర్(22వ నిమిషం) ఏకైక గోల్ చేయగా.. గ్రేట్ బ్రిటన్ తరఫున లీ మోర్టన్(27వ నిమిషం) గోల్ నమోదు చేశాడు. మ్యాచ్ ఆరంభం నుంచి ఇరు జట్లు హోరా హోరీగా తలపడ్డాయి. దాంతో ఫస్ట్ క్వార్టర్‌లో ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. అయితే సెకండ్ క్వార్టర్ ఆరంభంలోనే భారత్‌కు బిగ్ షాక్ తగిలింది. భారత ప్లేయర్ అమిత్ రోహిడాస్ రెడ్ కార్డ్‌తో మైదానం వీడాడు. ప్రత్యర్థి ఆటగాడు గాయపడేలా దురుసుగా ప్రవర్తించాడని అతన్ని రిఫరీ మైదానం బయటకు పంపించాడు. దాంతో భారత్.. మ్యాచ్ ఆసాంతం 10 మందితోనే ఆడింది.

రోహిడాస్ మైదానం వీడిన కాసేపటికే భారత్ గోల్ నమోదు చేసింది. 22వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్‌ప్రీత్ సింగ్ అద్భుతంగా గోల్‌గా మలిచి 1–0తో ఆధిక్యాన్ని అందించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో హర్మన్‌ప్రీత్‌కు ఇది ఏడో గోల్ కావడం విశేషం. అయితే ఈ ఆనందం క్షణాల్లో ఆవిరి అయింది. 5 నిమిషాల వ్యవధిలోనే గ్రేట్ బ్రిటన్ గోల్ నమోదు చేసి స్కోర్లను 1–1తో సమం చేసింది. 27వ నిమిషంలో లీ మోర్టన్ అద్భుత షాట్‌తో బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపించాడు. ఆ తర్వాత బంతిని పూర్తిగా తమ నియంత్రణలో ఉంచుకున్న గ్రేట్ బ్రిటన్.. భారత రక్షణ శ్రేణిని చేధిస్తూ పదే పదే గోల్ పోస్ట్‌పై దాడి చేసింది. భారత్ 10 మందితో ఆడుతుండటాన్ని గ్రేట్ బ్రిటన్ అడ్వాంటేజ్‌గా మార్చుకుంది.ఇక గ్రేట్ బ్రిటన్ గోల్ ప్రయత్నాలను భారత కీపర్ శ్రీజేష్ అద్భుతంగా అడ్డుకున్నాడు. దాదాపు 12 గోల్స్ ప్రయత్నాల్లో 11 గోల్స్‌ను అడ్డుకున్నాడు. దాంతో మ్యాచ్ సమయం ముగిసే వరకు ఇరు జట్లు 1–1తో సమంగా నిలవడంతో ఫలితం కోసం షూటౌట్ ఆడించారు. షూటౌట్‌లో తొలి రెండు ప్రయత్నాల్లో గ్రేట్ బ్రిటన్ గోల్స్ నమోదు చేయగా.. భారత ఆటగాళ్లు హర్మన్‌ప్రీత్, సుఖ్‌జీత్ సమం చేశారు. గ్రేట్ బ్రిటన్ మూడో ప్రయత్నాన్ని శ్రీజేష్ అడ్డుకోగా.. భారత్ నుంచి లలిత్ గోల్ నమోదు చేసి 3–2తో ఆధిక్యాన్ని అందించాడు. నాలుగో ప్రయత్నంలోనూ గ్రేట్ బ్రిటన్ విఫలమవ్వగా.. భారత్ నుంచి రాజ్‌కుమార్ గోల్ నమోదు చేసి 4–2తో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.



## బీసీసీఐ కండీషన్లకు ఇషాన్ కిషన్ ఓకే..!

భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్ ఇప్పుడు తన నిర్ణయంపై యూ–టర్న్ తీసుకున్నాడు. 2023 నుంచి భారత జట్టుకు దూరమైన ఇషాన్ కిషన్ ఈ నిర్ణయంతో తిరిగి టీమ్ ఇండియాలోకి రావాలని చూస్తున్నాడు. టీమ్ సెలక్టర్ల సూచనతో అతను పూర్తిగా మనసు మార్చుకున్నాడని మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇషాన్ కిషన్ టీమ్ ఇండియా నుంచి నిష్క్రమించాడు. మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ దేశవాళీ క్రికెట్‌లో ఆడాలని ఆటగాళ్లకు సూచించారు. దేశవాళీలో రాణిస్తే జట్టులోకి తిరిగి రావడం సాధ్యమవుతుందని తెలిపారు. కానీ ఇషాన్ కిషన్ తన రాష్ట్ర జట్టు జార□ండ్‌కు దేశవాళీ క్రికెట్‌లో ప్రాతినిధ్యం వహించకూడదని నిర్ణయించుకున్నాడు. బదులుగా ఐపీఎల్ కోసం శిక్షణ ప్రారంభించాడు. దీంతో బీసీసీఐ ఇషాన్ కిషన్‌ను సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చేర్చుకోలేదు. అలాగే భారత జట్టులో చోటు ఇవ్వలేదు. దేశవాళీ క్రికెట్ ను పక్కన పెడితే.. ఐపీఎల్ కు సిద్ధమైన ఇషాన్ కిషన్ కు ఐపీఎల్ సీజన్ కూడా రాణించలేదు. ముంబై ఇండియన్స్ తరఫున 14 మ్యాచ్‌లు ఆడి 320 పరుగులు మాత్రమే చేశాడు. పాయింట్ల పట్టికలో కూడా ఆ జట్టు అట్టడుగు స్థానంలో ఉంది. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. ఇషాన్ కిషన్ ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లో తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. సెలక్టర్ల నుంచి ఆదేశాలు అందడంతో ఇషాన్ కిషన్ ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఇషాన్ కిషన్ తన లభ్యత గురించి జార ండ్ స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌కు తెలియజేసినట్లు నివేదిక పేర్కొంది. ఈ సీజన్‌లో అతనికి జట్టు కమాండ్ కూడా ఇవ్వవచ్చని సమాచారం. ఇషాన్ కిషన్ దేశవాళీ క్రికెట్‌లో తన రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తాడా లేదా అనే దానిపైనే టీమ్ ఇండియాకు తిరిగి రావడం ఆధారపడి ఉంటుందని క్రిక్‌బజ్ నివేదిక పేర్కొంది. శ్రీలంక టూర్‌కు ఎంపికైన శ్రేయాస్ అయ్యర్ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కూడా అయిపోయింది. కానీ అతను దేశవాళీ క్రికెట్‌లో ముంబై తరఫున బాగా ఆడాడు. ఆ తర్వాత అయ్యర్ జట్టులోకి ఎంపికయ్యాడు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ
ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).